Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 322 పేజీలు 8 వెల : 5 గురువారం 24 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

అమరావతి రాజధాని, సీఆర్డీయే పరిధిలో సుమారు రూ.లక్ష కోట్లతో చేపట్టే పనులకు మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు.



శంకుస్థాపన చేయనున్నప్రధాని మోదీ

వేదిక మీద 30 మంది రాజధాని రైతులు, మహిళలకు అవకాశం

సభకు ఐదు లక్షల మంది ప్రజలు

హెలిప్యాడ్ నుంచి సభావేదిక వరకు ప్రధాని రోడ్ షో

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ

# అమరావతిలో రూ.లక్ష కోట్ల పనులు

అమరావతి : అమరావతి రాజధాని, సీఆర్డీయే పరిధిలో సుమారు రూ.లక్ష కోట్లతో చేపట్టే పనులకు మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. సభాప్రాంగణంలో మూడు వేదికలు ఏర్పాటు చేస్తామని.. ఒక వేదిక మీద 30 మంది రాజధాని రైతులు, మహిళలు, రాజధాని పరిరక్షణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మందికి పైగా ప్రజలు తరలివస్తారని, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు వివరించారు. ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. హెలిప్యాడ్ నుంచి సభావేదిక వరకు 1.1 కి.మీ. మేర ప్రధాని రోడ్ షో నిర్వహిస్తారని తెలిపారు. సభాప్రాంగణానికి చేరుకొనే కొన్ని రహదారులు, పార్కింగ్ ప్రాంతాలను గుంటూరు పోలీస్ రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు ఎస్పీ సతీశ్‌కుమార్, సీఆర్డీయే, పోలీసు అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. వాహనాల రద్దీ నియంత్రణ, రాకపోకలు, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీసులు ఇచ్చిన సూచనలను సీఆర్డీయే అధికారులకు తెలియజేసి గురువారం సాయంత్రానికల్లా పనులు పూర్తి చేయాలని..శుక్రవారం ఉదయం మళ్లీ క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షిస్తానని తెలిపారు. అనంతరం సీఆర్డీయే ప్రాజెక్టు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజధానిని అడవిలా మార్చారు...: వైకాపా ప్రభుత్వం మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందని, రైతులు ఇచ్చిన భూములను అడవిలా మార్చిందని నారాయణ మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రాజధానిలో పర్యటించిన చంద్రబాబు తక్షణం పనులను ప్రారంభించాల్సిందిగా ఆదేశించారు. రూ.41 వేల కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయి, పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పనులను ప్రధాని మోదీ చేతుల మీదుగానే తిరిగి ప్రారంభించాలని చంద్రబాబు నిర్ణయించారు' అని నారాయణ తెలిపారు.విజయవాడ పశ్చిమ బైపాస్‌నూ అందుబాటులోకి తెస్తున్నాం: 'అమరావతి నగరాన్ని జాతీయరహదారికి అనుసంధానం చేసే ఈ-13, ఈ-15, ఈ-11, సీడ్ యాక్సిస్ రహదారి పనులు పూర్తిస్థాయిలో కానందున ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఇతర రహదారులను పరిశీలించాం. సభాప్రాంగణానికి చేరుకునేందుకు మంగళగిరి నుంచి రెండు, తాడేపల్లి నుంచి ఒకటి, ప్రకాశం బ్యారేజ్ నుంచి రెండు, తాడికొండ నుంచి ఒకటి, హరిశ్చంద్రపురం నుంచి ఒకటి చొప్పున రహదారులున్నాయి.

విజయవాడ పశ్చిమ బైపాస్ నుంచి కూడా రావడానికి ఏర్పాట్లు చేశాం. 11 చోట్ల వాహనాలు పార్కింగ్ చేసుకోవచ్చు' అని మంత్రి వెల్లడించారు. మే రెండో తేదీ 3 గంటలకు ప్రధాని మోదీ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సభాప్రాంగణం వద్దకు వస్తారని, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుందని తెలిపారు.

# దిగొచ్చిన బంగారం ధరలు

3వేలకు పైగా తగ్గిన రేట్లు



న్యూఢిల్లీ:అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,700గా ఉంది. అటు- వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా ఉంది. మంగళవారం నాటి మల్టీ కమోడిటీ- ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది. చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు- లాభాలను దక్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు- పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



2లో..

## ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసింది

భారత్ ఐక్యతను విచ్ఛిన్నం చేసే కుట్ర

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



2లో..

## వీరయ్య చౌదరికి సిఎం చంద్రబాబు నివాళి


అంత్యక్రియల్లో పాల్గొన్న సిఎం, మంత్రులు

హంతకులను వదిలేది లేదని హెచ్చరిక

కత్తిపోట్లను చూస్తే ఇంత దారుణంగా హత్యచేస్తారా అనిపించింది

ఎక్కడున్నా పట్టుకుని శిక్షిస్తామని వెల్లడి

చౌదరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ



## ఎపి టెన్త్ ఫలితాలు విడుదల



ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్

81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు

93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టెన్త్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని అన్నారు. 1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు సాధించాయని ఆయన ప్రశంసించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయం సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, జీవితంలో రెండో అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని, విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తున్నామని లోకేష్ వివరించారు. ఫలితాల్లో 93.90 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19 నుంచి 28 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ సొసైటీ- నిర్వహించిన పది, ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. పదోతరగతి రెగ్యులర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలతో పాటు వీటిని కూడా మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఓపెన్ ఎస్.ఎస్.సి పరీక్షలు 26,679 మంది రాయగా, ఇంటర్ పరీక్షలకు 63,668 మంది విద్యార్థులు హాజరయ్యారు. పదిలో 37.93 శాతం, ఇంటర్ లో 53.12 శాతంఉత్తీర్ణత నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ అడ్మిషన్ నెంబర్ లేదా రోల్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలు పొందొచ్చు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 26 నుంచి మే 5 వరకు విద్యార్థులు ఏదైనా ఏపీ ఆ÷-లనైన్ కేంద్రంలో రుసుం చెల్లించవచ్చని అధికారులు సూచించారు. ఒక్కో సబ్జెక్టు రీ-కౌంటింగ్ కోసం రూ.200, జవాబు పత్రాల రీ-వెరిఫికేషన్ కోసం రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని పేరొన్నారు.



2లో..

## ఉగ్రదాడికి నిరసనగా వైసిపి క్యాండిల్ ర్యాలీ

జగన్ పిలుపుతో కొవ్వొత్తుల ప్రదర్శన

దాడిని తీవ్రంగా ఖండించిన మాజీసిఎం జగన్



2లో..

## జమ్మూకశ్మీర్‌లో 56 మంది విదేశీ ఉగ్రవాదులు.. వెల్లడించిన భద్రతా సంస్థలు

## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

**హైదరాబాద్:** నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా.. ఇకపై కొత్త లోగోతో తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇన్నాళ్లు ఈవీడీఎం లోగోతోనే ప్రజల్లోకి వచ్చిన హైడ్రా.. తాజాగా లోగోను మార్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్(ఐ) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించింది. జల సంరక్షణ చేపడుతూనే నగరాన్ని విపత్తుల నుంచి రక్షించుకుందామని సూచిస్తూ కొత్త లోగోను తీర్చిదిద్దారు. ఈ లోగోను అధికారికంగా ఆమోదించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైడ్రా కార్యాలయంతోపాటు– సిబ్బంది యూనిఫాం, వాహనాలపై కొత్త లోగోను ముద్రించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది హైడ్రా అధికారిక
సోషల్ మీడియా ఖాతాల్లో కొత్త లోగోను అప్‌డేట్ చేసింది.

## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఉత్తర తెలంగాణలో 45 డిగ్రీలకు చేరిక

హైదరాబాద్: తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్అలర్ట్ ప్రకటించింది. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు– వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఉందని.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది.

# పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు– పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు




పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

## ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసింది

అమరావతి: పహల్గాం సమీప బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు జనసేన అధినేత ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం అని, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుందని పవన్ కల్యాణ్ చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బైసరన్ లోయలోకి సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను పవన్ కల్యాణ్ అవనతం చేశారు. ’పహల్గాంలో జరిగిన దాడి నన్ను తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చనిపోయిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు– సంతాప దినాలను పాటిస్తుంది. పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటి–కై–నా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరలా జరగకుండా చూడాలి. భారత సాయుధ దళాలపై పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం, కలిసి కట్టుగా ఉందాం’ అని పవన్ కల్యాణ్ టీ–÷–వట్ చేశారు.

## ఉగ్రదాడికి నిరసనగా వైసిపి క్యాండిల్ ర్యాలీ

**అమరావతి:** పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శాంతి ర్యాలీ చేపట్టింది. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ లో పాల్గొన్నారు. పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నారాయణమూర్తి, అధికార ప్రతినిధులు కారుమూరి వెంకటరెడ్డి, శివశంకర్, మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, మంగళగిరి ఇన్‌ఛార్జి వేమారెడ్డి, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో క్యాండిల్ ర్యాలీలు చేపట్టింది. ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాండిల్ ర్యాలీలు నిర్వహించాలని పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉగ్రవాదుల దాడిని అమానుష చర్యగా పేర్కొన్న వైఎస్ జగన్.. దేశం అంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. పహల్గాం ఘటనలో పలువురు మరణించండం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఏపీకి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాంతిర్యాలీకి పిలుపునిచ్చారు. ఈ మేరకు, పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ బుధవారం సాయంత్రం అన్నీ జిల్లా కేంద్రాల్లోనూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలని ఆదేశించారు. వైఎస్ జగన్ పిలుపుతో సాయంత్రం పార్టీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీలు నిర్వహించారు. పహల్గాం ఉగ్రదాడిలో తెలుగు ప్రజల మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగన్.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి గురించి విని షాకయ్యా. ఈ పిరికిపందల హింసాత్మక చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ట్వీట్‌లో పేర్కొన్నారు.

## జమ్మూకశ్మీర్‌లో 56 మంది విదేశీ ఉగ్రవాదులు.. వెల్లడించిన భద్రతా సంస్థలు



జమ్మూకశ్మీర్‌లో అత్యధికంగా లష్కరే తయ్యిబా ముఠా సభ్యులున్నారని భద్రతాసంస్థలు వెల్లడించాయి. జమ్మూకశ్మీర్ లో 56 మంది విదేశీ ఉగ్రవాదులు ఉన్నారని భద్రతా సంస్థలు వెల్లడించాయి. వారిలో అత్యధికంగా లష్కరే తయ్యిబా ముఠా సభ్యులున్నారని పేర్కొన్నాయి. భద్రతా దళాలు నిర్వహిస్తున్న రికార్డుల ఆధారంగా ఈ విషయం వెల్లడవుతోంది. వారిలో 18 మంది జైషే మహమ్మద్, 35 మంది లష్కరే ముఠాలకు చెందినవారని వాటిని బట్టి తెలుస్తోంది. ముగ్గురికి హిజ్బుల్ ముజాహిద్దీన్‌తో సంబంధం ఉందని, వారు కూడా పాకిస్థాన్‌కు చెందినవారని భద్రతా సంస్థలకు చెందిన అధికారి ఒకరు వెల్లడించారు. ఇక 17 మంది స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. విదేశీ ఉగ్రవాదులతో పోల్చుకుంటే ఆ సంఖ్య తక్కువగా ఉంది. ఈ విదేశీ ఉగ్రవాదుల సంఖ్య ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని అన్నారు కశ్మీర్‌లో కొంతకాలం నుంచి పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో ఉగ్రవాదులు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు భద్రతా దళాలు భావిస్తున్నాయి. పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న ‘లష్కరే తయ్యిబా’ అనుబంధ విభాగం ‘ద రెసిస్టెన్స్ ఫ్రంట్’ ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన ఉగ్రమూకలు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది గాలిస్తున్నారు.పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ మిలిటరీ అప్రమత్తమైందా?
కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చేపట్టాయి. ఘటన నేపథ్యంలో ఎన్ఐఏ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టింది. మరోవైపు ఉగ్రదాడి దృష్ట్యా దిల్లీలోనూ భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇదిలా ఉంటే.. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్ర దాడిలో పాల్గొన్న ముగ్గురు టెర్రరిస్టుల ఊహాచిత్రాలను దర్యాప్తు బృందాలు విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు.

# వీరయ్య చౌదరికి సిఎం చంద్రబాబు నివాళి

ఒంగోలు: దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒంగోలులో తెదేపా నేత వీరయ్య చౌదరి మంగళవారం హత్యకు గురైన విషయం తెలిసిందే. దీంతో నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు చేరుకున్న సీఎం చంద్రబాబు.. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. సీఎం వెంట మంత్రులు అనిత, ఆనం, డోలా, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒంగోలులో టీడీపీ నేత హత్య తీవ్ర కలకలం రేపింది. టీడీపీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దారుణహత్యకు గురయ్యారు. మంగళవారం రాత్రి 7.30 గంటల సమయంలో ఒంగోలు బైపాస్ రోడ్డులో తన కార్యాలయంలో ఉన్న వీరయ్యని దుండగులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపారు. కత్తుల దాడిలో వీరయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరయ్య చౌదరి హత్య జీర్ణించుకోలేకపోతున్నానని బాబు అన్నారు. నిన్న నేను ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది.. హత్య పైన నిన్నటి నుంచి అన్ని విధాల అన్వేషిస్తున్నాం.. 12 టీములతో దర్యాప్తు చేస్తున్నాం.. కరుడు కట్టిన నేరస్తులతో హత్య చేయించారు.. 53 చోట్ల కత్తిపోట్లు–ఉన్నాయి. ఇలాంటివి చూసినప్పుడు రాష్ట్రంలో ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారా అని పిస్తుంది.. వీరయ్య చౌదరి మంచి నాయకుడు, సమర్థమైన వ్యక్తి అన్నారు. యువగళం సమయంలో 100 రోజులు నారా లోకేష్ తో తిరిగారు.. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో రైతులకు అండగా నిలబడ్డాడు.. ఎన్నికల సమయంలో చీరాల, సంతనూతలపాడు నియోజక



వర్గాల్లో వీరయ్య చౌదరి పని చేశారు.. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘోరాలు జరగడం జీర్ణించుకోలేక పోతున్నా.. సీసీటీవీ కెమెరాల నుంచి క్లూస్ కూడా తీసుకుంటున్నాం.. ఎవరికైనా హత్యపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9121104784 కి సమాచారం ఇవ్వండి.. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. నేరగాళ్లను పట్టుకుని తీరుతాం, కఠిన శిక్ష విధిస్తాం.. మా కుటుంబ సభ్యుల లాగా వీరయ్య కుటుంబాన్ని చేసుకుంటాం.. నేర రాజకీయాలు చేసేవాళ్లను తుదముట్టించే వరకు పోరాటం చేస్తాం.. రాష్ట్రం నేరస్థుల అడ్డాగా మారకూడదు.. హత్యలు చేయడం దుర్మార్గమైన పని.. హత్య కేసును ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు.. రాజకీయ కోణం, వ్యాపారం, ఆయన ఎదుగుదల జీర్ణించుకోలేక పోవడం లాంటి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం.. నేరస్తులు భూమి మీద ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని సిఎం వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ ముఖ్యనేత, ఎన్‌జీపాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యకు గురయ్యారు. వంటిపై మొత్తం 38 కత్తిపోట్లు ఉండటాన్ని బట్టి చూస్తే ఆయన్ను ఎంత కర్కశంగా పొడిచారో అర్థమవుతోంది. ఈ ఘటనతో నగర ప్రజలు ఉలిక్కిపడ్డారు. యావత్తు పార్టీశ్రేణుల్లో ఆందోళన నెలకొంది. నగరంలోని పాత బైపాస్ రోడ్డులోని వీరయ్య కార్యాలయంలోకి ప్రవేశించిన నలుగురు యువకులు కత్తులతో విచక్షణారహితంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రాత్రి 7.30 ప్రాంతంలో ఈ హత్య జరిగింది. నాగులుప్పలపాడు మండలం
అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వీరయ్య చౌదరి దాదాపు మూడు దశాబ్దాలకుపైగా ఒంగోలు నగరంతోపాటు ఉమ్మడి జిల్లాలోని రాజకీయ, వ్యాపార వర్గాల వారందరికీ సుపరిచితుడు. జడ్పీ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు దగ్గర బంధువుగా తొలుత ప్రజలకు పరిచయమైన వీరయ్యచౌదరి క్రమంగా రాజకీయ వ్యాపార వర్గాల్లో ఎదుగుతూ వస్తూ ఉమ్మడి జిల్లాలో గుర్తింపు పొందిన నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ టీడీపీ ముఖ్యనేతగా బాపట్ల పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. గతంలో 2014–19 మధ్య నాగులుప్పలపాడు ఎంపీపీగా పనిచేసిన వీరయ్యచౌదరి గత పదేళ్లుగా రాజకీయాల్లో మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఊహించని రీతిలో జరిగిన హత్యతో ఒంగోలు ప్రజానీకం ఉలిక్కిపడ్డారు.

## అందరి ఆమోదంతోనే భూభారతి

సూర్యాపేట: భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. దొరగారి గొప్పతనం ... స్వార్థంకోసం.. నలుగురు వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారని.. ధరణి అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిష్ట్రేషన్లు జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు–చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో
అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు. ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యా దు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటు–ందన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కాశ్మీర్‌లో ఉగ్రవాదులతో కాల్పులు

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో మరోసారి కాల్పుల మోత మోగింది. కుల్గామ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య భీకరంగా ఎదురు కాల్పులు కొనసాగాయి. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదుల్ని భారత్ సైన్యం మట్టుబెట్టిన కొన్ని గంటలకే తంగ్‌మార్గ్ ప్రాంతంలో ఈ ఎదురు కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ’ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ కీలక కమాండర్ భద్రతా బలగాలకు చిక్కినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. నిన్నటి పహల్గాం
ఘటనకు పాల్పడింది తామేనంటూ ’ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు నేటి తెల్లవారుజామున ఇద్దరు ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేందుకు యత్నిస్తుండగా.. వారిని సైన్యం కాల్చి చంపింది. ఎన్‌కౌంటర్ అనంతరం భారీగా మందుగుండు సామగ్రి, ఆయుధాలు, పాకిస్థాన్ కరెన్సీ భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

# లిక్కర్ కేసులో బిగ్‌బాస్‌ను బయటపెడతాం మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

అమరావతి,:రాష్ట్రంలో గత ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణం కేసు హాట్ టాపిక్‌గా నడుస్తోంది. ఈ స్కామ్‌లో నిందితులను పట్టుకునేందుకు సిట్ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే పలు ఆధారాలను సేకరించిన సిట్... ఈ స్కామ్‌లో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి విచారించగా.. షాకింగ్ విషయాలు బయటకు వచ్చాయి. జగన్ చెప్పడం వల్లే తాను చేసినట్లు అంగీకరించారు రాజ్ కసిరెడ్డి. ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణానికి సంబంధించి ఒక్కొక్కటిగా వాస్తవాలు బయటకు వస్తుండటంపై మంత్రి కొల్లు రవీంద్ర స్పందించారు. గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా అరాచక శక్తులకు స్థానం లేదంటూ వైసీపీకి మంత్రి మాస్ వార్నింగ్ ఇచ్చారు. బిగ్ బాస్ బండారం మొత్తం బయటపెడతామని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో ఇటుక పేర్చుకుంటూ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వ లేక వైసీపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. మద్యం స్కాంలో బాగోతాలన్నీ బయటకొస్తున్నాయని తెలిపారు. పేదల బియ్యాన్ని బొక్కిన పేర్ని నాని నేడు బీరాలు పోతున్నాడంటూ విమర్శించారు. మచిలీపట్నంలో కనీ వినీ ఎరుగని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రజాస్వామ్యంలో అరాచక శక్తులకు స్థానం లేదని మంత్రి కొల్లు రవీంద్ర మాస్ వార్నింగ్ ఇచ్చారు. కాగా.. లిక్కర్ స్కామ్ కేసులో గత కొద్దిరోజులుగా తప్పించుకు తిరుగుతున్న రాజ్ కసిరెడ్డిని ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు విజయవాడకు తీసుకొచ్చి.. లిక్కర్ స్కామ్‌పై సుదీర్ఘంగా విచారించారు. ఈ విచారణలో పలు కీలక విషయాలను సిట్ అధికారులు రాబట్టారు. అనంతరం కసిరెడ్డిని కోర్టుకు తరలించగా రిమాండ్ విధించడంతో విజయవాడ జైలుకు తరలించారు. మద్యం కుంభకోణం కేసులో మొత్తం 29 మందిని నిందితులగా చేర్చారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి ఏ1గా ఉన్నారు. అలాగే కసిరెడ్డి రిమాండ్ రిపోర్టులోనూ సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ప్రభుత్వానికి, పార్టీకి బాగా నిధులు వచ్చేలా మద్యం పాలసీపై వర్కవుట్ చేసే బాధ్యతను అప్పటి సీఎం జగన్ తనకు చెప్పినట్లు– కసిరెడ్డి ఒప్పుకున్నారు. అందరూ కలిసే మద్యం నుంచి ముడుపులు రాబట్టేందుకు పథకం రచించినట్లు– చెప్పుకొచ్చారు. అయితే ఈ కేసులో తన పాత్ర, కుట్ర,
నేరాన్ని అంగీకరించిన కసిరెడ్డి నేరాంగీకారపత్రంపై సంతకం చేసేందుకు అంగీకరించనట్లు– సిట్ అధికారులు తెలిపారు.

# ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# విశాఖ చుట్టూ భూములపై కన్ను

## అధికార పార్టీ నేతలే అసలు గద్దలు



**విశాఖపట్టణం:** వైకాపాను అదేపనిగా నిగ్గదీసి, విమర్శించిన అధికార కూటమి ఇప్పుడు విశాఖను అప్పనంగా మింగాలని చూస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు, ఐటి బూచి చూపి చుట్టుపక్కల భూములను కాజేయాలని అధికార టిడిపి నేతలు చూస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

విశాఖ జిల్లాలో 'ల్యాండ్ పూలింగ్' పక్రియ మళ్లీ మొదలైంది. భీమిలి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఆనందపురం మండలం రామవరం, గంగసాబి అగ్రహారంలలో రూ.వేల కోట్ల విలువైన 245 ఎకరాలను కాజేసేందుకు టిడిపి కీలక ప్రజాప్రతినిధి స్కెచ్ సిద్ధం చేశారు. ఈ భూములను తన అనుయాయులైన పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టి ఆర్థిక లబ్ధి పొందాలని చూస్తున్నారు. తన వ్యూహం పక్కాగా పారేందుకు విశాఖ

అర్బన్ మెట్రోపాలిటన్ రీజియన్ అథారిటీ వీఎంఆర్‌డిఎని తెరపైకి తెచ్చి నేరుగా రంగంలోకి దిగారు.

2014-2019 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వం అమరావతిపై అధిక కేంద్రీకరణ చేయడంతో ఈ పనులు ఆగిపోయాయి. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఈ పక్రియ ముందుకు సాగలేదు. నేడు టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భూసమీకరణ మళ్లీ ప్రారంభమైంది. ఈ నియోజకవర్గానికి చెందిన కీలక ప్రజాప్రతినిధి గతంలో ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించిన రైతులతో నేరుగా చర్చలు జరుపుతున్నారు. వీఎంఆర్‌డిఎ అధికారులూ వచ్చారని, గతంలో చెప్పిన విధంగా ఎ÷-లాట్లు- ఇస్తామని చెబుతున్నారని రైతులు తెలిపారు. తొమ్మిదేళ్ల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ పక్రియ ప్రారంభించింది. 2016 అక్టోబర్ 14న జిఒ నంబర్ 290ని తీసుకొచ్చింది. భూములను ప్లాట్లుగా మార్చి రైతులకు ఎకరాకు 900 గజాలు వీఎంఆర్‌డిఎ ద్వారా అభివృద్ధి చేసి ఇస్తామని ప్రకటించింది. అనందపుర మండలంలోని గంగసాని అగ్రహారం సర్వే 1, 2 నెంబరులో 135 ఎకరాలు, రామవరం సర్వే నెంబరు 121లో 110 ఎకరాలు చొప్పున సమీకరించేందుకు సిద్ధమైంది. ఈ భూములు 170 మంది రైతుల సాగులో

ఉన్నాయి. శొంఠ్యాం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో, కనమాం-గోరంట మధ్య రోడ్డుకు అనుకొని ఉన్న ఈ ప్రాంతంలో ఎకరా భూమి కోట్ల రూపాయల్లో ఉంది. అప్పట్లో రాజకీయ దళారులు రంగ ప్రవేశం చేసి ఈ భూములకు ఎకరాకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ కొందరి రైతులకు అడ్వాన్స్‌లు ఇచ్చారు. జీడి, మామిడి తోటలు ఉన్న ఈ భూములను చదును చేసినా ప్లాట్లు వేసే పక్రియ ప్రారంభం కాలేదు. అప్పట్లో భూసమీకరణకు అంగీకరించినందున మరో ఆరు నెలల్లో రైతులకు ఎకరాకు 900 గజాల చొప్పున ఎ÷-లాట్లు- ఇస్తామని, ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడేలా వీఎంఆర్‌డిఎ చర్యలు తీసుకుంటు-ందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెబుతున్నారు. మాదాపూర్, గచ్చిబౌలి తరహాలో ఇక్కడికి ఐటి కంపెనీలు రాబోతున్నాయని ఊదరగొడుతున్నారు. గతంలో టిడిపి ఆధ్వర్యంలో ఎంవిపి కాలనీ లే అవుట్, మిథిలాపురి కాలనీ లే అవుట్లు- రూపుదిద్దుకున్నాయని, ఇదే తరహాలో గంగసాని అగ్రహారం, రామవరం అభివృద్ధి చెందనున్నాయని ఈ నెల పదిన ఈ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వీఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్‌విశ్వనాథన్, చైర్మన్ ప్రణవ్ గోపాల్ రైతులకు చెప్పుకొచ్చారు. ల్యాండ్ పూలింగ్ కింద తీసుకోనున్న భూముల్లో ఎమ్మెల్యే గంటా భూమి పూజ చేశారు. దీనిలో వీఎంఆర్‌డి అధికారులు కూడా పాల్గొన్నారు. మొత్తానికి మళ్లీ భూముల కాజేతకు రంగం సిద్ధం అయ్యిందన్న ప్రచారం సాగుతోంది.

# ఎన్నాళ్లీ ఉచిత భూ పందేరాలు !

రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూ పందేరాలు సామాన్యులకు సంకటంగా మారుతున్నాయి. పేరుకు పరిశ్రమల యాజమాన్యాలకు కట్టబెడుతున్నా..తదుపరి కాలంలో ఇవి వ్యాపారానికి మార్చుకుంటున్నారు.

ప్రజాప్రయోజనాలు పక్కకు పోతున్న తీరును పట్టించుకోవడం లేదు. ఇటీవల హైదరాబాద్ కంచెగచ్చిబౌలి లో 400 ఎకరాల భూ వివాదం ఈ కోవలోనిదే. గతంలో ఈ భూమిని ఓ పారిశ్రామిక వేత్తకు అప్పగించారు. దానిని కోర్టు ద్వారా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కానీ కాంగ్రెస్ ఇక్కడ చిత్తశుద్ధి ప్రదర్శించకుండా మళ్లీ అమ్మకానికి సిద్దపడింది. ఈ క్రమంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో సమస్య తీవ్రత తెలిసింది. ప్రభుత్వాలు తమ అవసరాలు లేదా ఉచిత పథకాల కోసం ఇష్టారీతిన భూములను కట్టబెడుతున్నారు. ప్రపంచాలు తిరుగుతూ రండి పెట్టుబడి పెట్టండి..భూములు ఇస్తాం..విద్యుత్ ఇస్తాం..నీరు ఇస్తాం అని ప్రాచారాలు సాగిస్తున్నారు. విశాఖలో గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన రీతినే తాజాగా టిడిపి ప్రభుత్వం అనుసరిస్తోంది. ఇప్పటికే రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల్లో కమర్షియల్ కార్యకాలా పాల కారణంగా 15 ఎకరాల వరకు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే తాజాగా టిసిఎస్‌కు భూములు కట్టబెట్టడం, అదికూడా అత్యంత చౌకకు అందచేయడం వివాదంగా మారింది. దీనిని విపక్ష వైకాపా కూడా వ్యతిరేకించింది. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖ నగరంలోని రుషికొండ ప్రాంతంలో ఎకరం కేవలం 99 పైసల చొప్పున టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టిసిఎస్‌కు 21.16 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా అప్పగించడం దారుణం. 99 పైసలకు ఎకరా ఎలా అప్పగిస్తారన్నదే సమస్య. రుషికొండలో భూమి విలువ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ రేట్ల ప్రకారం ఒక చదరపు గజం రూ.30 వేలు ప్రాతిపదికగా తీసుకున్నా ఒక ఎకరం సుమారు రూ.15 కోట్లు. అంటే, టిసిఎస్‌కు ఇచ్చిన 21.16 ఎకరాల భూమి సుమారు రూ.320 కోట్లకు మించి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 2012లో జారీ చేసిన జిఒఎంఎస్ 571 ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వరాదు. 2జి స్పెక్ట్రమ్ కేసులో, ఇతర కేసుల్లో ప్రభుత్వ భూముల వంటి ప్రకృతి వనరుల విషయంలో ప్రభుత్వం ప్రజల ట్రస్టీగా మాత్రమే వ్యవహరించాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు మార్కెట్ ధర కన్నా తక్కువకు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిన విషయం అందరికీ తెలిసిందే! కనుక రాష్ట్ర ప్రభుత్వ విధానాలనేగాక సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా టిడిపి కూటమి సర్కారు ఉల్లంఘించినట్లే. ఒక్క 2024 ఏడాదిలో టిసిఎస్ రూ.62,165 కోట్ల లాభం గడించగా అటువంటి కంపెనీకి 99 పైసల లీజుకు విలువైన ప్రభుత్వ భూమిని ముట్టజెప్పడం హాస్యాస్పదం. నిజానికి భూములను ప్రైవేట్ సంస్థలే కొనుగోలు చేయించేలా చూడాలి. 99 పైసలకు ఇవ్వడమన్నది ఎక్కడి విధానమో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. నయా ఉదారవాద విధానాల్లో ముఖ్యాంశమైన ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అమలుకు ఇది తాజా ఉదాహరణ. ఈ నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమన్న మేధావుల విమర్శలు పట్టించుకోవడం లేదు. ఇంత చౌకగా ఊమిని కట్టబెట్టడం, అదీ టిసిఎస్ లాంటి సంస్థకు కట్టబెట్టడం అసవరమా అన్నది ఆలోచనచేయాలి. ఆ భూ పందేరాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయడం అవసరం. ఆ ప్రాంతంలో టిసిఎస్ కంపెనీ ఒక ఐటి పరిశ్రమను పెట్టి 12 వేల ఉద్యోగాలు కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతోంది కానీ గతంలో చాలా కంపెనీల యజమాన్యాలు పెట్టుబడులు పెడతామని, ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి చౌకగా ప్రభుత్వ భూములు తీసుకున్నారేతప్ప యువతకు ఉద్యోగాలు కల్పించలేదు. భూములు ప్రైవేటు కంపెనీల ఆధీనంలోనే

ఉండడమేగాక వాటిని బ్యాంకుల్లో కుదువబెట్టి భారీగా రుణాలు తీసుకుని, ఆ తరవాత వాటినీ ఎగ్గొట్టిన ఉదంతాలెన్నో ఉన్నాయి. అనంతపురం లేపాక్షి మొదలు ఒంగోలు వాన్‌పిక్ శ్రీకాకుళం జిల్లా థర్మల్ కేంద్రాల వరకూ వేల ఎకరాల భూములు కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాల్లో చిక్కుకున్న విషయం చంద్రబాబుకు తెలియందికాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఇలాంటి పందేరాలు చూస్తూ ఉండడం సరికాదు. వందలు, వేల ఎకరాలను సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ పెద్దలు ఒక్క సెంటు- జాగా కూడా పేదలకు ఇవ్వరు. పేదల ఇళ్లకు మాత్రం మీనమేషాలు లెక్కబెడతారు. పడావు భూముల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి అరెస్టు చేయమని, లాఠీలకు పని చెప్పమనీ పోలీసులను పురమాయిస్తారు. ప్రజల సొత్తును, ప్రకృతి సంపదను అధికారంలో వున్నవారు తమ అనుయాయులకు కట్టబెట్టే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా అమలవుతోంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, వైఎస్ హయాంలో ఇలాంటి పందేరాలు సాగాయి. ఇప్పుడు చంద్రబాబు మరోమారు తన గారడీ ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సరకార్ తెలంగాణ కూడా ఫార్మాపేరుతో ఇలాగే వ్యవహరిస్తోంది. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇదే పెడధోరణిని సాగించింది. ఇప్పుడేమో భూముల పందేరంపై నంగనాచిలా కొట్లాట చేస్తోంది. భూములను కట్టబెట్టడంలో అంతా ఒకే తాను ముక్కలన్నది ప్రజలు గ్రహించాలి. ఇకపోతే ఉమ్మడి ఎపిలో 2006 నుండి 2011 మధ్య 88,492 ఎకరాల భూమిని వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1,027 వివిధ కంపెనీలకు కట్టబెట్టింది. తద్వారా రాష్ట్ర ఖజానా అక్షరాలా లక్ష కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయిందని కాగ్ తేల్చింది. ఈ విధానాలను దేశంలోకి తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ కాగా ప్రస్తుతం ఓడరేవుల మొదలు విమానాశ్రయాలను సైతం అదానీ, అంబానీలకు కట్టబెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ తీరు చూస్తూనే ఉన్నాం. గంగవరం పోర్టు కోసం పోరాటం చేసి భూములు అప్పగించిన వారు ఇప్పుడు నిరాశ్రయులయ్యారు. కానీ ఆ భూములను, పోర్టును అదానీ ఎగురేసుకు పోయారు. కారుచౌకగా భూములు అప్పగించడం, అనుచితమైన రాయితీలివ్వడం, చట్టాలను సడలించే విధానాలతో వచ్చే పెట్టుబడులు రాష్ట్రానికిగానీ, ప్రజలకుగానీ దీర్ఘకాలికమైన ప్రయోజనాలు కలిగించిన దాఖలాలు లేవు. టిసిఎస్ విశాఖలో 12 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నా ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇతర ఐటి కంపెనీలతో పాటు- ఉద్యోగుల సంఖ్య తగ్గించే దిశలో ఆ కంపెనీ కూడా ఉంది. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం టిసిఎస్

# యువ ఓటర్లు లక్ష్యంగా బిజెపి కార్యాచరణ

### జాతీయ భావాలతో ఆకట్టుకునేలా వ్యూహం



**హైదరాబాద్:** బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి మార్చాక బిజెపిలో కొంత ఊపు తగ్గింది. తెలంగాణలో అధికారంలోకి వచ్చే ఛాన్స్ ఉన్నా కోల్పోయిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు బిజెపి మళ్లీ పుంజుకునేలా యత్నాలు చేస్తోంది. ఈ దశలో కొత్త అధ్యక్షుడు ఎవరన్న చర్చ సాగుతోంది. సమర్థత కన్నా కులాల కుంపట్లు బిజెపిలో అగ్గి రాజేస్తున్నాయి. బిసిలకే అంటూ కొత్త నినాదం బయలు దేరింది. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా ఇంకా కొనసాగుతున్నందున ఆయన అటు కేంద్రంలోనూ..ఇటు రాష్ట్రంలోనూ దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఇదే క్రమంలో తెలంగాణలో పార్టీ పటిష్టతపైనా పెద్దలతో చర్చిస్తున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఓట్ల వేసేది ఎక్కువగా యువతేనని బీజేపీ భావిస్తోంది. సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్యనే ఎక్కువ. తెలంగాణలో మొత్తం 3కోట్ల 03లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఓటరు ఎన్‌రోలింగ్ జాబితాలో దాదాపు 4లక్షల మంది 18-19 సంవత్సరాల వయసు ఉన్న కొత్త ఓటర్లు చేరుతున్నారు. మొత్తం ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్య కోటికిపైనే ఉంటుందని, ప్రతీ ఎంపీ , అసెంబ్లి సెగ్మెంట్‌లో వీరి ఓట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని బీజేపీ అంచనా వేస్తోంది.అందుకే యువత ఓట్లను పొందాలంటే జాతీయవాద అంశాలపై వరుస కార్యక్రమాలను నిర్వహించాలని బీజేపీ అధిష్టానం రోడ్ మ్యాప్ ఇచ్చినట్లుగా తెలస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో చాపకింద నీరులా విస్తరించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ ప్రణాళికలు సిద్దం చేసుకుంది. జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. జాతీయవాద అంశాలను ప్రజల్లో మరీముఖ్యంగా యువతరాన్ని ఆకట్టుకునేవిధంగా ప్రస్తావిస్తూనే స్థానిక సమస్యలను కూడా లేవనెత్తాలని భావిస్తోంది. ఎంపి ఎన్నికల్లో మంచి ఫలితాలు రావడంతో ఇప్పటి నుంచే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ యోచిస్తోంది. జాతీయవాద అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం వెనక యువత ఓట్లను కొల్లగొట్టడమే కాషాయ పార్టీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. దీర్ఘకాలిక వ్యూహం లక్ష్యంగా చేసుకుని వరుసగా జాతీయవాదాన్ని తట్టిలేపే కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. అధిష్టానం ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి జిల్లాకు , ప్రతి అసెంబ్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా కో.ఆర్డినేటర్లను నియమించి పనిచేస్తోంది. ఇప్పటికే ఆరెస్సెస్ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఎలా సైలెంట్ గా ప్రచారం చేస్తుందో అలా తెలంగాణలోనూ కార్యచరణ ప్రారంభించింది. పోలింగ్ బూత్‌స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలను ప్లాన్ చేసుకుంటున్నారు. దేశ విభజన సమయంలో

చోటు చేసుకున్న

మారణకాండపై ప్రచారం, దేశ విభజన గాయాలకు చెందిన ఫోటోలు, ఫిల్మ్‌లను, నాటి వార్తా పత్రికల ప్రతులను ప్రదర్శన చేయడం కూడా వీరి లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ బాగా ఉపయోగిస్తున్నారు.

సార్వత్రిక ఎన్నికలనాటికి ప్రతి పల్లెలో జాతీయవాదాన్ని తట్టిలేపుతూ యువతను సంఘటితం చేసేలా బీజేపీ ఎ÷-లాన్ చేసిందని అంటున్నారు. ఇది వర్కవుట్ అయితే సైలెంట్ ఓట్ల సునామీ ఉంటుందని బీజేపీ వర్గాలు నమ్మకంతో ఉన్నాయి. జమిలి ఎన్నికల గురించి పలవరిస్తున్న బిజెపి దీనిని త్వరగా ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నం మొదలు పెట్టింది.

# అమీర్ డ్రీమ్ ప్రాజెక్ట్.. మహాభారతం

### త్వరలోనే పట్టాలకెక్కిస్తానన్న నటుడు



ముంబై: 'మహాభారతం' రూపొందించడం తన కల అని స్టార్ హీరో అమీర్ ఖాన్ అన్నారు. తనకు ఉన్న పెద్ద ఆశయాల్లో అది కూడా ఒకటని తెలిపారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. భారతీయ ఇతిహాసానికి తాను ప్రాణం పోయాలనుకుంటు-న్నట్లు- వెల్లడించారు. రామాయణ,మహాభార పురాణ ఇతిహాసాలకు ప్రజల్లో ఆదరణ ఎప్పుడూ ఉంటుంది. అయితే ప్రజల్లో నాటుకున్న భావాలకు భిన్నంగా సినిమాలు తీస్తే బొక్కబోర్లా కొడతారు. ఆదిపురుష్ అందుకే ఫ్లాప్ అయ్యింది. చారిత్రక ఛావా విజయం కూడా మనం గమనించవచ్చు.

ఇక ఇప్పటికే బాలీవుడ్‌లో భారీ స్థాయిలో 'రామాయణ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగంను విడుదల చేయనున్నారు. ఇప్పుడు 'మహాభారతం' కూడా రానుందని చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

ఈ క్రమంలో మహా భారతం'ను నేటితరానికి అందించాలనేది నా కల అని అమీర్ ఖాన్ అన్నారు. ఈ ఏడాది దీని పనులు ప్రారంభించానుకుంటున్నట్లు వెల్లడించారు. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో దీన్ని చూపించలేం. అందుకే సిరీస్‌లుగా దీన్ని అందించాలని నిర్ణయించుకున్నాను. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోని ఎంతోమంది దర్శకులు దీనిలో వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు ఎవరు సరిపోతారో చూసుకొని నటీనటులను ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేనని కూడా తెలిపారు.ఇక గతంలోనూ అమీర్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. దీని విషయంలో బాధ్యతతోపాటు- భయం కూడా ఉందన్నారు. ఎలాంటి తప్పు లేకుండా భారీస్థాయిలో దీనిని రూపొందించాలనుకుంటున్నా. భారతీయులుగా ఈ కథ మన రక్తంలోనే ఉంది. కాబట్టి, ఇది నాపై ఎంతో బాధ్యత పెంచింది.

# హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారంజపాన్ లో బిజీబిజీగా గడిపారు. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన తెలంగాణ రైజింగ్ టీమ్ హిరోషిమా నగరాన్ని సందర్శించింది. సీఎం రేవంత్రెడ్డి మంత్రి శ్రీధరాబాబుతో కలిసి జాతిపిత, శాంతిదూత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అటామిక్ బాంబ్ డోమ్ ను వారు సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణు బాంబు దాడిలో మరణించిన వారి స్మృతి చిహ్నం వద్ద పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హిరోషిమా అసెంబ్లీని కూడా సందర్శించారు. సిఎం రేవంత్ బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు.

'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టు-బడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టు-గా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ-, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు.

# కాశ్మీర్ ఉగ్రదాడిపై తీవ్ర దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ:**జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని అత్యంత హేయమైన ఘటనగా పేర్కొన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ 'ఎక్స్' వేదికగా పోస్టులు పెట్టారు. 'పహల్గాం ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం. ఇదొక క్రూరమైన, అమానవీయ చర్య. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం భయానకం. ఇది క్షమించరానిది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పోస్ట్ చేశారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై కేంద్ర

హోం మంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన.. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అత్యంత హేయమైన ఈ చర్య వెనుక ఉన్నవారిని చట్టం ముందుకు తీసుకొస్తామని.. వారిని వదిలిపెట్టబోమన్నారు. ఉగ్రమూకల దుష్ట ఎజెండా ఎప్పటికీ విజయవంతం కాదన్నారు. ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పం దృఢమైనదన్న ప్రధాని.. అది మరింతగా బలపడుతుందని స్పష్టంచేశారు.

పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉగ్రమూకల పాశవిక ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో బాధిత కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన సీఎం.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రకాల్పుల్లో పదుల సంఖ్యలో పర్యాటకులు మృతిచెందిన ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యను ఖండించారు.

## పదవ తరగతిలో పెరిగిన ఉత్తీర్ణత శాతం





**అత్యధికంగా కేజీబీవీలో 82.22 శాతం ఉత్తీర్ణత**

**అత్యల్పంగా పోలకల్ జెడ్పీలో 34.5% ఉత్తీర్ణత**

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**

ఏప్రిల్ 23 సి.బెళగల్ మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలల్లో 700 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 373 మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు జ్యోతి, ఆదం భాషలు తెలిపారు. వీరిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 45 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 37 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించి 82.22 శాతం తో మండలంలో మొదటి స్థానంలో నిలవగా, సంగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 76 శాతం ఉత్తీర్ణత సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 72శాతం, ఇనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68 శాతం ఉత్తీర్ణత సాధించారని, కంబదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 65శాతం, సి.బెళగల్ ఆదర్శ పాఠశాలలో 63 శాతం, బురాన్ దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 62 శాతం, సి.బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50 శాతం, ముడుమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 48 శాతం, కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 44 శాతం, మారం దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 42.8 శాతం, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34. 57% విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పదవ తరగతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లోని శరత్ కుమార్ 555 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా,

సంగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బి.సుజాత 551 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలువగా, బురాన్ దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బి.వినయ్ కుమార్ 548 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. సి.బెళగల్ మండలంలో 2024లో 44% ఉత్తీర్ణత సాధించగా, 2025లో 53% ఉత్తీర్ణత సాధించి గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధించామని ఎంఈఓ లు తెలిపారు.బి.వినయ్ కుమార్ 548మార్కులు,బి. సుజాత 551 మార్కులు

## పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు








**560 మార్కులతో మండల టాపర్ గా పెండేకల్లు ఆర్.ఎస్ జడ్పీ హైస్కూల్ విద్యార్థిని సి.శిల్ప.**

**జొన్నగిరి హాస్టల్ నందు 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రోజున విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో తుగ్గలి మండల విద్యార్థులు సత్తా చాటారు.తుగ్గలి మండల వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాలలో 72.45 శాతం ఉత్తీర్ణత సాధించారు.మండల పరిధిలోని గల పెండేకల్లు ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 84 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత సాధించారు. పెండేకల్ జడ్పీ హైస్కూల్ నందు 560 మార్కులతో శిల్ప మండలంలో మొదటి స్థానంలో నిలువగా,559 మార్కులతో అప్పన రెండవ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరేంద్ర ప్రసాద్,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా తుగ్గలి లోని కస్తూరిబా పాఠశాల యందు 92 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్.ఓ షాహిన్ తెలియజేశారు.జొన్నగిరి హాస్టల్ నందు విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మరియు హాస్టల్ సిబ్బందితో కలిసి కేకును కత్తిరించి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు.మండల కేంద్రమైన తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలయం 47 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు బాబురావు తెలియజేశారు.తుగ్గలి జడ్పీ పాఠశాల యందు 541 మార్కులతో టాపర్ గా నిలిచిన ఆయేషా సిద్దిఖా ను ఆయన అభినందించారు.అదేవిధంగా మండల కేంద్రమైన తుగ్గలిలో గల నోవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల యాజమాన్యం తెలియజేసింది.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 23**



జిల్లా షెడ్యూల్ కులముల సర్వీస్ కో-ఆపరేటివ్ సహకార సంఘం లిమిటెడ్, కర్నూలు వారు ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26, జిల్లా షెడ్యూల్ కులముల స్కీం వైస్ రుణాల కొరకు ఈనెల 14వ తేదీ నుండి మే 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సి.బెళగల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎం.రాణెమ్మ తెలిపారు. కావున దరఖాస్తు చేసుకోవలసిన అభ్యర్థులు తెల్ల రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ మరియు సి.బెళగల్ మండలంలోని బ్యాంక్ అకౌంట్ బుక్ తో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## కరుణామయ విద్యాసంస్థల విద్యార్థుల ప్రభంజనం

### పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమమైన ఫలితాలు



నంద్యాల పట్టణంలోని శ్యామ్ నగర్ నందు ఉన్న కరుణామయ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమమైన ప్రతిభ కనపరచారని పాఠశాల వ్యవస్థాపకులు దండే దస్తగిరి తెలిపారు. పరీక్షలకు 26 మంది విద్యార్థులు హాజరైతే 26 మంది విద్యార్థులు కూడా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అందులో 12 మంది విద్యార్థులకు పైగా 500 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ దండే వెంకట నరేష్ మాట్లాడుతూ అర్షద్ 572, కిజర్ 562 మార్కులతో పాఠశాల టాపర్స్ గా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ దండే వెంకట్ నరేష్ మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో ఉత్తమమైన ఫలితాలు సాధించామని, విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి పెట్టకుండా

మంచి ఫలితాలు సాధించామని, సాధారణమైన విద్యార్థులను తీసుకుని అసాధారణ ఫలితాలు సాధించడం 30 సంవత్సరాల అనుభవమున్న కరుణామయ విద్యాసంస్థలకే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయండి

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**నంద్యాల, ఏప్రిల్, 23 :-ఉత్తేజిత న్యూస్**



జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై కమిటీ సభ్యులచే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివియం లక్ష్మీ నారాయణ, ఇరిగేషన్ ఎస్ఈ ఎన్.శివప్రసాద్ రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి నాగమునేశ్వరీ, డిఎస్డిఓ రాజు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పాణ్యం, సంగమేశ్వరం, సంజామల, బోయవాండ్లపల్లె గ్రామాల్లో గతంలో పర్యాటక అభివృద్ధి కోసం భూములను కేటాయించడం జరిగిందని సదరు భూములను మ్యూటేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా పర్యాటక రంగ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను దురాక్రమణలకు గురికాకుండా పాణ్యం, సంగమేశ్వరం ప్రాంతాల్లో కంచె ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు తయారుచేయాలని పర్యాటక అభివృద్ధి అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అహోబిలంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి 2.5 ఎకరాల భూమి కేటాయిస్తే అందులో త్రీ స్టార్ హోటల్ ఏర్పాటు చేయడంతో పాటు బండి ఆత్మకూరు మండలం పడమటూరు గ్రామంలో కెసి కెనాల్ కు పరీవాహక ప్రాంతానికి చెందిన 2 ఎకరాలు కూడా టూరిజంకు కేటాయిస్తే అందులో బోటింగ్, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తే టూరిజం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. సున్నిపెంట ప్రాంతంలో 178 ఎకరాల రెవెన్యూ భూములను గుర్తించామని అందులో పర్యాటకానికి అవసరమైన 50 ఎకరాలు గుర్తించాలని పర్యాటక అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా బెల్లుం గుహలు, మహానంది, అహోబిలంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అహోబిలం ప్రాంతంలో స్వదేశీ దర్శన్ కార్యక్రమం ద్వారా ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ ఏర్పాటు చేస్తున్నామని అందులో పార్క్, రెస్టారెంట్, ఫిల్మ్ థియేటర్ తదితర ఏర్పాటు చేస్తున్నట్లు పర్యాటక అధికారి జాయింట్ కలెక్టర్ కు వివరించారు.

డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ



## తిరుమలలో భాష్యకారుల ఉత్సవం ప్రారంభం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 23.**

తిరుమల శ్రీవారి ఆలయంలో భాష్యకారుల ఉత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. 19 రోజుల పాటు ఈ ఉత్సవం జరుగనుంది. మే 2న శ్రీ భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు.భగవద్ రామానుజులు విశిష్టాద్వైత సిద్ధాంతపరంగా మీమాంస గ్రంథానికి "శ్రీభాష్యం" పేరుతో వ్యాఖ్యానం చేశారు. అందుకే భాష్యకారులుగా పేరొందారు. శ్రీరామానుజులవారు జన్మించిన అరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాదీ శ్రీవారి ఆలయంలో భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు.భాష్యకారుల ఉత్సవాల మొదటిరోజున బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మొదటి గంట అనంతరం శ్రీ రామానుజులవారిని బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జీయ్యంగార్లు దివ్యప్రబంధ గోష్టి చేపట్టారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## మే 3న శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో పుష్పయాగం

- మే 2న అంకురార్పణ

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 23**

తిరుపతి శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో మే 3వ తేదీన పుష్పయాగం నిర్వహించనున్నారు. మే 2వ తేదీన సాయంత్రం పుష్పయాగానికి అంకురార్పణ జరుగనుంది. మే 3న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి పలు రకాల పుష్పాలతో అభిషేకం చేస్తారు. అనంతరం రాత్రి 7 గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) రూ.1,000/- చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. శ్రీ కోదండరామాలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. ఈ బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.

## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు-పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.

## రైతులు పండ్ల తోటల పెంపకం చేపట్టాలి: ఏపీఓ రామన్న

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 23**



రైతులు ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకాలను చేపట్టాలని మండల అదనపు కార్యక్రమాధికారి రామన్న అన్నారు. సోమవారం సి.బెళగల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. అనంతరం మాస్టర్లను తనిఖీ చేసి హాజరును చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ వేసవికాలం దృశ్య ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉపాధి కూలీలు ఉదయం ఏడు గంటల లోపు ఉపాధి పనులకు హాజర అవ్వాలని, ప్రతిరోజు ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ లో మాస్టర్లు ద్వారానే ఉపాధి కూలీలకు హాజరు వేయడం జరుగుతుందని, హాజరు ఫోటో దిగేటప్పుడు ఒకసారి దిగిన వ్యక్తి మరోసారి ఫోటో దిగరాదని తెలిపారు. కొలతల ప్రకారం పని చేస్తే ఒక రోజుకు 307 రూపాయల వేతనం లభిస్తుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద పొలం ఉన్న రైతులు పండ్లతోటలు వేసుకునేందుకు ముందుకు రావాలని, పండ్ల తోటల ద్వారా ఎక్కువ లాభం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రామ్ శంకర్, మేటీలు జాన్, కృష్ణప్ప, సుందరాజు తదితరులు ఉన్నారు.

## బేతంచెర్ల కెజిబివి గురుకుల పాఠశాలలో 92% ఉత్తీర్ణత

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి:**



బేతంచెర్ల నుండి బనగానపల్లెకు పోయే రహదారిలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోబుధవారం వెలువడిన పది పరీక్షల్లో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ అబిదా బేగం,తెలిపారు.పాఠశాల టాపర్ గా బేతంచెర్ల మండలం గూటుపల్లి గ్రామానికి చెందిన బి.దివ్యాంజలి,568/600,ద్వితీయం స్థానంలోబేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన ఎస్ రూహి సల్మాన్ బేగం, 549/600,తృతీయ స్థానంలోబేతంచెర్ల మండలం మర్రికుంట గ్రామానికి చెందిన ఏం లిఖిత, 538/600 మార్కులు సాధించినట్లు తెలిపారు.39 మంది విద్యార్థులకు 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు అభినందించి కేక్ ను కట్ చేశారు.

## విజయవాణి విద్యార్థుల విజయకేతనం.

**ఉత్తేజిత ప్రతినిధి... నందికొట్కూరు : ఏప్రిల్.23**



**పదవతరగతి ఫలితాల్లో తాలూకా మొదటి ర్యాంక్ లు విజయవాణిదే.**

**విద్యార్థులను అభినందించిన యాజమాన్యం.**

నందికొట్కూరులో విజయవాణి విద్యార్థులు బుధవారం వెలువడిన పదవతరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామసుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం 2024 - 2025 పదవతరగతి ఫలితాలు విడుదలవడంతో విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో జి జయంత్ అనే విద్యార్థి 596 మార్కులు సాధించారని, డి.రష్మిత 591 మార్కులు, ఎస్ ఆఫ్సిన 590, షాహిద్ ఆఫ్రిద్ 586, అబ్దుల్ రహమాన్ 585 మార్కులు సాధించారని అన్నారు. అంతే కాకుండా మా పాఠశాలలో 590 మార్కులకు పైగా 3 విద్యార్థులు, 580 కి పైగా 13 మంది, 550కి పైగా 52 మంది, 500 కి పైగా 85 మంది విద్యార్థిని విద్యార్థులు మంచి ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. మా పాఠశాలకు ఇంత చక్కటి విజయాన్ని అందించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామిరెడ్డి, డైరెక్టర్ శేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు..

## జడ్పీ పాఠశాలలో మెరిసిన ఆణిముత్యం

**- సత్తా చాటిన వడ్డెమాన్ పాఠశాల విద్యార్థి**

**- నల్లమల జస్వంత్ ను అభినందించిన ఉపాధ్యాయ బృందం**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 23-:**



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థిని ,విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు . అందులో భాగంగానే బుధవారం మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లమల్ల జస్వంత్ అనే విద్యార్థి 516 మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాల ప్రథమ టాపర్ గా నిలిచారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థి జస్వంత్ ను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ పాఠశాల హెడ్మాస్టర్ జుబేదా, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అల్లి హుస్సేన్ ,రఫీ అహ్మద్, నౌమాన్ హుస్సేన్, హబీబుల్లా, శివ కోటిరెడ్డి మరియు ఉపాధ్యాయురాలు శివమ్మ, నాగ సుశీల, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక


# ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచే.. ఫుడ్స్..!





రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతుండటం కలకలం రేపుతోంది. ప్రస్తుతం మళ్లీ జేఎన్.1 వేరియంట్ రూపంలో వైరస్ విస్తరిస్తుండటం గుబులు రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో మనం అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. పబ్లిక్ ఏరియాలో మాస్క్ ధరించడం, చేతులను తరచూ శుభ్రం చేసుకోవడం, సామాజిక దూరం పాటిస్తే.. కరోనా మహమ్మారి నుంచి దూరంగా ఉండొచ్చు. కొవిడ్ నుంచి రక్షణ పొందడానికి.. రోగనిరోధక శక్తిని పెంచుకోవడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా ఊపరితిత్తుల ఆరోగ్యాన్ని రక్షించే.. ఆహారంపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ఊపితితిత్తులను ఆరోగ్యంగా ఉంచే.. ఆహారాల గురించి డాక్టర్ అక్షత్ చద్దా మనకు వివరించారు.

యాపిల్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయని జాన్స్ హాప్‌కిన్స్ బ్లూమ్‌బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధ్యయనం స్పష్టం చేసింది. యాపిల్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

ఉసిరిలో టానిన్లు, పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, గాలిక్ యాసిడ్,విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దీనిలో యాంటీఇన్ ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. ఇవి ఊపిరితిత్తులలో వాపును నివారిస్తాయి.

బీట్‌రూట్, బ్రోకలీ.. బీట్‌రూట్ మీ ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచే.. ఉత్తమమైన వెజిటెబలు. యూరోపియన్ రెస్పిరేటరీ జర్నల్‌లో ప్రచు రించిన అధ్యయనం ప్రకారం.. ఊపరితిత్తుల సమస్య ఉన్నవారిలో ఫిట్‌నెస్‌ను మెరుగుపరు స్తాయని పేర్కొంది. బ్రకోలీ లో విటమిన్ సి ఉంటుం ది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. బ్రకోలీలో లభించే అణువులు ఊపిరితిత్తులను వైరల్ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుందని లండన్‌లోని ఫ్రాన్సిస్ క్రిక్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు స్పష్టం చేశారు.

# నిద్రలేమి సమస్యకు చెక్ పెట్టేయండి..!





జాజికాయ మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. జాజికాయ.. దీని గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. దీన్ని బిర్యానీ, నాన్‌వెజ్ కూరలు, స్వీట్స్, కేక్స్‌లో వేస్తే.. ఎక్స్‌ట్రా టేస్ట్, మంచి సువాసన తీసుకొస్తుంది. ఇది ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. జాజికాయలో జాజికాయలో ఫైబర్, థియామిన్, విటమిన్ బి 6, కాల్షియం, ఐరన్, మాంగనీస్, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. దీనిలో మిరిస్టిసిన్, మేస్‌లిగ్నన్ అనే పదార్థాలు శక్తిమంతమైన పదార్థాలు ఉంటాయి. ఆయుర్వేదంలోనూ అనేక వ్యాధుల చికిత్సలో వాడుతుంటారు. ఆయుర్వేదం డయేరియా, వాంతులు, పొట్టనొప్పి, గ్యాస్ సమస్యలతోపాటు నిద్రలేమి, మూత్రపిండ సమస్యల చికిత్సలో దీన్ని వాడుతుంటారు.

యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. జాజికాయలో యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది శరీరంలో వాపును తగ్గిస్తుంది. ఆర్థరైటిస్‌తో సహా వివిధ దీర్ఘకాలిక పరిస్థితులలో వాపు కారణంగా అనేక సమస్యలు ఎదురవుతాయి. జాజికాయ శరీరంలో ఇన్‌ఫ్లమేటరీ ప్రతిస్పందనలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించి.. క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది.. బ్యాక్టీరియా ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. జాజికాయ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఇన్ఫక్షన్ల నయం అవుతాయి. జాజికాయలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇవి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు రాకుండా నివారిస్తుంది.

పెయిన్ కిల్లర్‌లా పనిచేస్తుంది.. జాజికాయలో న్యాచురల్ అనాల్జేసిక్ గుణాలు ఉంటాయి. జాజికాయలో మిరిస్టిసిన్, ఎలిమిసిన్ వంటి సమ్మేళనాలు.. నొప్పి నుంచి ఉపశమనం ఇస్తాయని అధ్యయనాలు పేర్కొన్నాయి.


ప్రశాంతమైన నిద్ర అందిస్తుంది.. ప్రస్తుతం ఒత్తిడి, డిజిటల్ స్క్రీన్‌ల వాడకం ఎక్కువకావటం వంటి కారణాల వల్ల చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. మీరూ నిద్రలేమి కారణంగా బాధపడు తుంటే.. జాజికాయ గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. జాజికాయలోని మిరిస్టిసిన్ అనే పదార్థం ప్రశాంతతను ప్రోత్సహిస్తుంది. రోజూ రాత్రి వేడి పాలలో చిటికెడు జాజికాయ పొడి వేసుకుని తాగితే.. ప్రశాంతంగా నిద్రపడుతుంది.

మగవారికి మేలు చేస్తుంది.. బలహీనమైన లైంగిక సామర్థ్యం, ఇన్‌ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడే మగవారికి జాజికాయ ఔషధంలా పనిచేస్తుంది. ఇది లైంగిక ప్రేరేపణను మేరుగుపరుస్తుందని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. సెక్స్ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా వీర్యకణాలను వృద్ధి చేయడంలో సాయపడుతుంది. పురుషుల్లో ఏర్పడే నపుంసకత్వం, శీఘ్ర స్కలనం వంటి లైంగిక సమస్యలను దూరం చేస్తుంది.ఇది పురుషుల్లో లైంగిక శక్తిని పెంచి శుక్రకణాల వృద్ధికి తోడ్పడుతుంది. జాజికాయలోని మిరిస్టిసిన్- మెదడు చురుకుదనాన్ని పెంచడంతోపాటు అల్జీమర్స్, డిప్రెషన్‌లను తగ్గిస్తుందని పరిశోధనలూ చెబుతున్నాయి.


# ఎముకలును ఆరోగ్యంగా, బలంగా ఉంచే.. డ్రైఫ్రూట్స్..!



మీ ఎముకలును ఆరోగ్యంగా, బలంగా ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా ఉండటానికి కాల్షియం చాలా ముఖ్యం. కాల్షియం రిచ్ డ్రై ఫ్రూట్స్ గురించి ఈ స్టోరీలో చూద్దాం. ఎముకలు బలహీనపడితే ఏ పని చేయాడానికీ శరీరం సహకరించదు, బాడీ బలహీనంగా మారుతుంది. చెడు ఆహర అలవాట్లు, జీవనశైలి మార్పులు, నిశ్చల జీవనశైలి కారణంగా.. ఎముక సంబంధిత సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వెన్నునొప్పి, కాళ్ల నొప్పులు, మణికట్టు నొప్పి, వేళ్ల నొప్పులు.. వంటి సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. ఎముకలు బలంగా ఉండాలంటే.. కాల్షియం చాలాముఖ్యం. చాలామందికి కాల్షియం అనగానే.. పాలు మాత్రమే గుర్తుకు వస్తాయి. అయితే, ప్లాంట్ బేస్డ్ ఆహారం, డ్రై ఫ్రూట్స్, నట్స్‌లోనూ కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పెద్దవారు రోజుకు







బాదం.. బాదంలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది, 28 గ్రాముల బాదంలో 76 %ఎస్త్ర% కాల్షియం ఉంటుంది. బాదంలో మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, లాంటి మినరల్స్, ఒమేగా-3, 6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ప్రొటీన్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఆరోగ్యాన్నిచ్చే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఉండదు. విటమిన్- ఇ శాతం ఎక్కువే. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో రాగి, మాంగనీస్ కూడా అధికంగా ఉంటాయి. రోజూ నానబెట్టిన బాదం తీసుకుంటే.. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి.

అంజీర్.. అంజీర్ పోషకాల స్టోర్ హౌస్. అంజీర్ పండ్లలో 100 గ్రాములకు 55 %ఎస్త్ర% కాల్షియం ఉంటుంది. దీనిలో డైటరీ ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంజీర్‌లో ఉండే ఐరన్.. రక్తలేమిని దూరం చేస్తుంది. కాల్షియం లోపం కారణంగా బాధపడేవారు.. రాత్రిపూట అంజీర్‌ను నీళ్లలో నానబెట్టి ఉదయం తీసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు.

నువ్వులు..నువ్వులలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. దీనిలో 100 గ్రాములకు 989 %ఎస్త్ర% కాల్షియం ఉంటుంది. వీటిలో కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి బలమైన ఎముకల అభివృద్ధికి తోడ్పడతాయి. వీటిలోని మోనో అసంతృప్త కొవ్వులు మెదడు అభివృద్ధికి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

హాజెల్‌నట్స్.. హాజెల్‌నట్స్ దాదాపు 114 కాల్షియం ఉంటుంది. దీనితో పాటు.. విటమిన్ సమృద్ధిగా ఉంటాయి. రాగి, మాంగనీస్, ఫోలేట్, యాంటీఆక్సిడెంట్లు, ఫాస్పరస్ కూడా అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచుతాయి.

జీడిపప్పు.. జీడిపప్పులో దాదాపు 57.20 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉంచుతుంది. దీనిలో ప్రొటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. జీడిపప్పు బరువు తగ్గడానికి, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది.


# పీరియడ్స్ వస్తాయంటే.. భయం.. భయం

మెనోఫోబియా అంటే పీరియడ్ ఫోబియా. అమ్మాయిలలో, మహిళలలో నెలసరి పట్ల భయం, ఆందోళన ఉంటే దాన్ని మెనోఫోబియా అంటారు. మెనో అంటే రుతుక్రమం, ఫోబియా అంటే భయం. దీనిలో పీరియడ్స్ వస్తున్నాయంటే తీవ్రమైన ఒత్తిడి, బాధ, ఆందోళన, ఎగవేత ప్రవర్తనలు ఉంటాయి. మెనోఫోబియా కారణాలు ఒక్కో వ్యక్తికీ.. ఒక్కోలా ఉంటాయి. కొంతమంది మహిళలకు బాధాకరమైన పీరియడ్స్ ఉండొచ్చు. రుతుక్రమానికి సంబంధించిన సాంస్కృతిక నిషేధాలు ఉండొచ్చు. ఈ అనుభవాలు పీరియడ్స్ అంటే భయం, ఆందో ళనకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. . ఇది కాకుండా, సామాజిక కళంకం, విద్య లేకపోవడం, రుతు స్రావం గురించి అపోహలు కూడా వీటికి కారణం కావచ్చు.

మెనోఫోబియా లక్షణాలు.. పీరియడ్స్ సమయంలో తీవ్రమైన ఆందోళన, పీరియడ్స్ ముందు, పీరియడ్స్‌లో ఆందోళన, ఎక్కువగా ఆలోచించడం., అధిక ఋతుస్రావం, కండరాల ఒత్తిడి, విపరీతమైన వణుకు, విపరీతమైన చెమట, భావోద్వేగాలను నియంత్రించడంలో ఇబ్బంది, పీరియడ్ వస్తువులను చూసి ఆందోళన చెందుతారు, పీరియడ్స్ సమయంలో స్కూల్‌కు, ఆఫీస్‌కు వెళ్లడం మానేయడం, నెలసరి గురించి చింత, శ్వాస ఆడకపోవటం.

# ఈ సూప్ తాగితే బరువు తగ్గడం పక్కా..



బరువు తగ్గాలంటే చాలా వరకూ కార్బోహైడ్రేట్స్ తగ్గించాలి. వీటి బదులు ఫైబర్, ప్రోటీన్స్ ఎక్కువగా ఉండాలి. అందులో భాగంగా రాగి చికెన్ సూప్ ట్రై చేయండి. ఇది ఎంతో టేస్టీగా ఉంటుంది. చేయడం కూడా ఈజీనే. రెగ్యులర్‌గా చేసుకుని తాగితే చాలా వరకూ బరువు తగ్గుతారు. మరి ప్రాసెస్ ఏంటో చూద్దామా..

రాగులు.. రాగుల్లో ఎక్కువగా ఐరన్, ఫైబర్ ఉంటుంది. అందుకే వీటిని వెజిటేబుల్స్, చికెన్ కలిపి తీసుకుంటే ప్రోటీన్స్, విటమిన్స్, ఖనిజాలు అందుతాయి. ఇది బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. మరి ఈ సూప్ తయారు చేసేందుకు ఏం కావాలి.. ఎలా తయారు చేయాలో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు, రాగి పిండి 2 చెంచాలు, చికెన్ బోన్ లెస్ 100 గ్రాములు, క్యారెట్ 1 సన్న తరుగు, బీన్స్ 10 తరుగు, బ్రకోలీ లేదా కాలీ ఫ్లవర్ తరుగు పావు కప్పు, శనగలు లేదా స్వీట్ కార్న్ పావు కప్పు, పచ్చిమిర్చి తరుగు 2, అల్లం ఓ అంగుళం వెల్లుల్లి రెబ్బలు 10, కూరగాయలు ఉడికించిన నీరు 2 కప్పులు, కొత్తిమీర తరుగు కొద్దిగా, ఉల్లిపాయ 1 తరుగు, పసుపు చిటికెడు ఉప్పు తగినంత.. మిరియాల పొడి తగినంత, వెన్న 1 చెంచా,

తయారీ విధానం.. ముందుగా చికెన్‌ని కడిగి చిన్నముక్కలుగా కట్ చేయాలి. కూరగాయల్ని కొద్దిగా ఉప్పు వేసి మరిగించి నీటిని వడకట్టి పక్కనపెట్టండి. పాన్ తీసుకుని బటర్ వేసి వెల్లుల్లి, అల్లం, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు వేసి ఫ్రై చేయాలి. తర్వాత ఉల్లిపాయలు బంగారు గోధుమ రంగు వచ్చేవరకూ ఫ్రై చేసి ఉడికించిన కూరగాయలు, చికెన్ వేసి పసుపు పొడితో వేయించాలి. ఫ్రై అయ్యాక కూరగాయలు ఉడికించిన నీరు, మరో 4 కప్పుల నీరు, ఉప్పు వేసి మరిగించాలి. మరుగుతుండగానే మరో కప్పులో నీరు పోసి రాగిపిండి వేసి ఉండలు లేకుండా కలపాలి. ఇప్పుడు మరుగుతున్న కూరగాయల నీటిలో వేసి మరిగించాలి. మంట సిమ్‌లో పెట్టాలి. లేకపోతే త్వరగా రాగిపిండి గడ్డకడుతుంది. కూరగాయలు, చికెన్ ముక్కలు ఉడికాయనుకున్నాక ఉప్పు సరిచూసి మిరియాల పొడి , కొత్తిమీర వేయడమే.

బరువు తగ్గడం.. రాగి అనేది గ్లూటెన్ రహిత ధాన్యం. ఇందులో ఫైబర్, ఐరన్, ఖనిజాలు, విటమిన్ సి సహా విటమిన్స్ ఉన్నాయి. ఇవి పోషకాహార లోపాన్ని తగ్గిస్తాయి. ఇది రాత్రుళ్ళు తీసుకుంటే మరీ మంచిది నిద్ర బాగా పడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గేందుకు హెల్ప్ అవుతుంది. దీంతో బరువు తగ్గుతారు.

# ఆడవారు ప్రేమించిన వారికోసం..






స్త్రీలు సాధారణంగా మృదు స్వభావులు. తాము ప్రేమించిన వారికోసం ఏమైనా చేస్తారు. అంతేకాకుండా వారికి సంబంధించిన పర్సనల్ విషయాలను కూడా వారితోనే పంచుకోవాలనుకుంటారు. వేరేవారితో చెప్పుకోవడానికి ఇబ్బందిపడినప్పటికీ ప్రేమించిన వారితో షేర్ చేసుకోవడానికి ఏ మాత్రం వెనుకాడరు.

బాధపెట్టినప్పుడు.. ఇబ్బంది పెట్టినప్పుడు కోప్పడినప్పుడు, మాటలు అన్నప్పుడు, శారీరకంగా దాడిచేసినప్పుడు ఎక్కువగా ఇబ్బంది పడతారు. సహిస్తారు. కానీ, వెంటనే వదిలేయడం వారికి ఇష్టం ఉండదు

టైమ్ స్పెండ్ చేయడం.. ఆడవారు వారు ఇష్టపడే మగవారితో క్వాలిటీ టైమ్ స్పెండ్ చేయడానికి ట్రై చేస్తారు. వారితో కలిసి మంచి ప్లేస్‌కి వెళ్ళడం, డేట్ చేయడం, సినిమాకి వెళ్ళడం ఇలా ఏదైనా వారితో గడపడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతారు. కలిసి సమయాన్ని గడిపితే మానసిక బంధాన్ని బలపరుస్తుందని నమ్ముతారు.

ఫిజికల్‌గా.. అదే విధంగా తమకు నచ్చిన మగవారితో ఫిజికల్‌గా దగ్గరవ్వాలని కోరుకుంటారు. వేరేవారు వారిని ముట్టుకోవడానికి కూడా ఇష్టపడరు. ఎప్పుడు కూడా ఇష్టపడే మగవారిని కౌగిలించుకోవాలని వారి సాంగత్యంలో సేద తీరాలని కోరుకుంటారు. అంతే కానీ, ఏదో తప్పుడు ఉద్దేశ్యంతో మాత్రం కాదు.

సపోర్ట్‌గా ఉండడం.. అదే విధంగా మగవారు బాధలో ఉన్నప్పుడు వారికి కచ్చితంగా సపోర్ట్ చేస్తారు. వారి కష్టాలను విని పంచుకోవడం, వారికి ఓదార్పునివ్వడం ఇలా వారికి తోచిన సాయాన్ని చేయడానికి ఎప్పుడు కూడా రెడీగా ఉంటారు. ఎవరు నమ్మినా, నమ్మకపోయినా తాము ప్రేమించిన వారు లైఫ్‌లో సక్సెస్ అవుతారని బలంగా నమ్ముతారు.

చివరిగా.. ఓ అమ్మాయి ప్రేమించిందంటే వారు వెనుక ముందు చూడకుండా ప్రతి విషయంలోనూ మగవారిని నమ్ముతారు. వారే తమ లోకంగా బతుకుతారు. ఎలాంటి ఆనందం, బాధ వచ్చిన వారితోనే పంచుకుంటారు. వారి కళ్ళల్లో వేయి వత్తులు వేసుకుని ప్రేమికుడి కోసం ఎదురుచూస్తుంటారు.

# రూ.500 నోట్లకు నకిలీల బెడద

**పట్టుకోలేనంత పకడ్బందీగా ముద్రణ**

**కేంద్ర హోంశాఖ, ఆర్బీఐ హెచ్చరికలు**




హైదరాబాద్: మీ జేబులో రూ.500 నోట్లు ఉన్నాయా.. ఎవరి నుంచి అయినా ఈ నోట్లు తీసుకుంటున్నారా.. తస్మాత్ జాగ్రత్త. అవి నిజమైన నోట్లా లేక నకిలీవో అనేది నిర్ధారించుకోవాల్సిందే. లేకపోతే ఇబ్బందుల్లో పడాల్సి వస్తోంది. మార్కెట్లోకి వెల్లువలా నకిలీ రూ.500 నోట్లు వచ్చిపడటమే ఇందుకు కారణం. బ్యాంకు ఉద్యోగులు సైతం గుర్తించలేనంతగా అసలైన నోట్ల మాదిరిగానే నకిలీలను ముద్రించి, చెలామణిలోకి తెస్తున్నట్లు అధికార వర్గాలు హెచ్చరిస్తున్నాయి. అధునాతన టెక్నాలజీని వినియోగించి ముద్రిస్తున్న ఇటువంటి నోట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని కేంద్ర హోంశాఖ సూచించింది. నకిలీ నోట్ల విషయంలో డీఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్), ఎఫ్ఐయూ (ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్), సీబీఐ, ఎన్ఐఏ, సెబీ తదితర సంస్థలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఈ సమస్యకు మూలాన్ని కనుగొనాలని ఈ సంస్థలకు సూచించింది.

**ఇలా గుర్తించండి**నకిలీ రూ.500 నోట్లపై 'రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా' అనే పేరులో 'రిజర్వ్' అనే ఇంగ్లీషు పదంలో 'ఈ' అనే అక్షరానికి బదులు 'ఏ' అనే అక్షరం పడింది. నోటు మొత్తాన్ని ఆసాంతం పరీక్షించి, ఇంగ్లీషు అక్షరాలను పూర్తిగా పరిశీలిస్తే కానీ ఈ తప్పు దొరకదు.

నోట్లను జాగ్రత్తగా పరిశీలించడం కుదరని మార్కెట్ ప్రదేశాల్లో, ఇంగ్లీషు చదవడం అంతగా రాని గ్రామీణ, సెమీఅర్బన్ ప్రాంతాల్లో ఇటువంటి నోట్లను చెలామణి చేస్తున్నారు.

ఇటువంటి నకిలీ నోట్లు బ్యాంకుల్లోకి వచ్చినా, సాధారణ ఉద్యోగులు పట్టుకోలేకపోతున్నారు. వీటిని తీక్షణంగా పరిశీలించే అలవాటు ఉన్న బ్యాంకు ఉద్యోగులే గుర్తించగలుగుతున్నారు.

**ఏం చేయాలి?** రూ.500 నోటు తీసుకునేప్పుడు.. సెక్యూరిటీ థ్రెడ్, నోటు ముద్రణ నాణ్యత, డిజైన్ చక్కగా ఉండడం, నోటు రంగు చేతికి అంటుతుందా.. వంటివి పరిశీలిస్తే, నకిలీదో కాదో తెలుస్తుంది. ఇంగ్లీషు పదాల్లో అక్షర దోషాలున్నా కూడా నకిలీదే.

**విదేశీ సంస్థల ప్రమేయం?**

దేశంలో చెలామణిలోకి వస్తున్న రూ.500 నకిలీ నోట్ల వ్యవహారంలో కొన్ని విదేశీ సంస్థల ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు అనుమానిస్తున్నాయి. పాకిస్థాన్లో ముద్రించి, బంగ్లాదేశ్ ద్వారా వీటిని మన దేశంలోకి పంపిస్తున్నట్లు భావిస్తున్నారు. మనదేశానికి వ్యతిరేకంగా పనిచేసే ఉగ్రవాద సంస్థలకు నిధులు సమకూర్చేందుకే ఇలా చేస్తున్నట్లు దర్యాప్తు వర్గాల అంచనా. పూర్తిగా ప్రభుత్వం ముద్రించే నోట్ల తరహాలోనే నకిలీ నోట్లు కనిపిస్తున్నాయని పేర్కొంటున్నారు.




# భారత ప్రభుత్వంపై ఎల్జీ, శాంసంగ్ దావా

**ఇ-వృథా నిర్వహణ నిబంధనలపై**

**ఇప్పటికే కోర్టుకెక్కిన డైకిన్, హావెల్స్, వోల్టాస్**

దిల్లీ: భారత ప్రభుత్వంపై దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ సంస్థలు ఎల్జీ, శాంసంగ్ దావా వేశాయి. తమ వ్యాపారాలపై దేశ పర్యావరణ నిబంధనలు ప్రభావం చూపిస్తున్నాయంటున్న కంపెనీల జాబితాలో ఇవీ చేరాయి. ఈ దావాలు మంగళవారం విచారణకు రానున్నాయి. తాజా పరిణామంతో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ ధోరణులపై విదేశీ కంపెనీలు, మన ప్రభుత్వం మధ్య నడుస్తున్న వివాదం ముదిరినట్లయింది. ఈ వార్తలపై కంపెనీలు, భారత ప్రభుత్వం స్పందించలేదని వార్తా సంస్థ 'రాయిటర్స్' పేర్కొంది. చైనా, అమెరికా తర్వాత భారీఎత్తున ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు జమవుతోంది మన దేశంలోనే. గతేడాది దేశంలోని ఇ-వ్యర్థాల్లో 43 శాతమే రీసైకిల్ చేశారని భారత్ పేర్కొంది. ఇప్పటికే డైకిన్, భారత్కు చెందిన హావెల్స్, ఓల్టాస్ కూడా ప్రభుత్వంపై ఇ-వ్యర్థాల అంశంలోనే దావా వేశాయి. రీసైకిల్ చేసే కంపెనీలకు చెల్లించేందుకు ఒక ప్రాథమిక ధర నిర్ణయించాలన్న అంశానికి వ్యతిరేకంగా శాంసంగ్, ఎల్జీ గతంలో ప్రభుత్వంలో చర్చలు జరిపాయి. దిల్లీ హైకోర్టులో ఎల్జీ దాఖలు చేసిన దావా ప్రకారం. 'మా అభిప్రాయాలను తీసుకోవడంలో భారత ప్రభుత్వం విఫలమైంది. 'కాలుష్య కారకులే చెల్లింపులూ చెయ్యాలి' అంటూ మాపై పన్నులు విధించడం వల్ల ప్రభుత్వం సాధించాలనుకుంటున్న లక్ష్యాలు నెరవేరవ'ని పేర్కొంది. శాంసంగ్ కూడా తన 345 పేజీల ఫైలింగ్లో 'ధరల నియంత్రణ వల్ల పర్యావరణ రక్షణ లక్ష్యాలు నెరవేరవు' అని పేర్కొంది.



# బంగారం రూ.1,00,000

**రికార్డు స్థాయికి 10 గ్రాముల ధర.. కిలో వెండి రూ.98,200**

బంగారం ధర కొనుగోలుదార్లకు అందనంతగా దూసుకెళ్తోంది. అంతర్జాతీయంగా చూస్తే, అమెరికా – చైనా మధ్య మాత్రమే టారిఫ్ వివాదం అధికంగా ఉండి, మిగిలిన దేశాలతో వాణిజ్య ఒప్పందాల దిశగా ప్రయత్నాలు జరుగుతున్నా, పసిడిలోకి పెట్టుబడులు భారీగా తరలిరావడంపై బులియన్ వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాముల) మేలిమి (24 క్యారెట్ల) బంగారం ధర సోమవారం తొలిసారిగా 3,400 డాలర్ల మార్కును అధిగమించింది. ఒక్క రోజులోనే ఔన్సు బంగారం ధర 110 డాలర్లు పెరిగి 3,424 డాలర్లకు, ఔన్సు వెండి ధర 33 డాలర్లకు చేరాయి. అమెరికా డాలర్ విలువ రూ.85.15 వద్ద ఉంది. ఫలితంగా దేశీయ విపణిలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర తొలిసారిగా రూ.1 లక్షను అధిగమించింది. రాత్రి 11.30 గంటల సమయానికి అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర 3,413 డాలర్లు, ఔన్సు వెండి ధర 32.6 డాలర్ల వద్ద ఉండగా, హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1,00,015 వద్ద, కిలో వెండి ధర రూ.98,200 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

**ఈ ఏడాదే రూ.21,000కు పైగా పెరిగిన బంగారం**

ఈ ఏడాదిలో మేలిమిబంగారం 10 గ్రాములు రూ.21,000కు (26%) పైగా పెరిగింది. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్- పాలస్తీనా, ఇజ్రాయెల్-హెజ్బొల్లా (లెబనాన్) మధ్య యుద్ధం, చైనాపై అమెరికా భారీ టారిఫ్లు, ఆంక్షల నేపథ్యంలో ఈ ఏడాది మార్చిలో ఔన్సు బంగారం ధర 3,000 డాలర్లను మించింది. రూపాయితో పోలిస్తే, డాలర్ విలువ దాదాపు స్థిరంగా ఉన్నా.. మరికొన్ని ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే బలహీనపడుతోంది. అమెరికాలో వడ్డీరేట్లు తగ్గి, డాలర్ బలహీనపడే అవకాశాలున్నందునే, సురక్షిత పెట్టుబడి సాధనంగా భావిస్తూ బంగారంపైకి పెట్టుబడులను అంతర్జాతీయ పెట్టుబడిదారులు మళ్లిస్తున్నారని చెబుతున్నారు. ఇవన్నీ కలిసి బంగారం ధర పెరిగేందుకు కారణమవుతోంది.

**అంతర్జాతీయ విపణికి, మనకు తేడా ఇదీ**

2024 జులై ముందు వరకు పసిడి-వెండిపై 18% పన్ను భారం పడేది. అందువల్ల అంతర్జాతీయంగా ధర తక్కువగా ఉన్నా, ఇక్కడ మరింత అధికంగా ఉండేది. గత జులై బడ్జెట్లో కస్టమ్స్ సుంకాన్ని 9% తగ్గించారు. అంటే విదేశాలకు మనకు ఇంతమేర తేడా ఉంటుంది. అంతర్జాతీయంగా ధరలు పెరగడం, రూపాయితో పోలిస్తే డాలర్ విలువ అధికం కావడం వల్ల దేశీయంగా బంగారం ధర మరింత ఎక్కువగా ఉంటోంది.

# ఏడాదికి 80 లక్షల ఉద్యోగాల సృష్టి

**భారత్లో వచ్చే 10-12 ఏళ్లు సాధ్యమే : ముఖ్య ఆర్థిక సలహాదారు నాగేశ్వరన్**



న్యూయార్క్: వచ్చే 10-12 ఏళ్లలో, ఏడాదికి కనీసం 80 లక్షల ఉద్యోగాలను భారత్ సృష్టించగలదని భారత ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు (సీఈఏ) వి.అనంత నాగేశ్వరన్ పేర్కొన్నారు. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో తయారీ రంగ వాటాను పెంచడం ద్వారా, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. దీన్ని సాధించాలంటే బాహ్య పరిస్థితులు అతి పెద్ద సవాలుగా ఉన్నాయని తెలిపారు. కొవిడ్ తర్వాత తయారీ రంగంలో చైనా ఆధిపత్యం సాధించిందని, అదే తరహాలో జీడీపీలో తయారీ రంగ వాటాను పెంచుకోవాలని భారత్ చూస్తోందని తెలిపారు. కొలంబియా విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ అండ్ పబ్లిక్ అఫైర్స్లో భారతీయ ఆర్థిక విధానాలపై నిర్వహించిన 'కొలంబియా ఇండియా సమ్మిట్ 2025'లో అనంత నాగేశ్వరన్ మాట్లాడారు. 'కృత్రిమ మేధ, సాంకేతికత, రోబోటిక్స్ వంటివి ఈ ప్రయాణంలో కీలకపాత్ర పోషిస్తాయి. మన దేశం పరిమాణం పరంగా, భారీ సంక్లిష్ట సవాళ్లను అధిగమించాలి. మనం సృష్టించాల్సిన ఉద్యోగాల సంఖ్యను పరిశీలిస్తే, ఏడాదికి 80 లక్షలుగా ఉన్నాయి. కృత్రిమ మేధ అనేది ప్రారంభ స్థాయి ఉద్యోగాలను తీసివేయడంలో పెద్ద పాత్ర పోషించే అవకాశం ఉంది. తక్కువ ఐటీ ఆధారిత సేవల ఉద్యోగాలు కూడా ముప్పులో పడొచ్చ'ని ఆయన తెలిపారు.

# అమెరికాతో అక్టోబరు కల్లా ఒప్పందం

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

శాన్ఫ్రాన్సిస్కో: ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ)పై అమెరికా ప్రభుత్వంతో భారత్ చాలా చురుగ్గా చర్చలు జరుపుతోందని.. తొలి దశ ఒప్పందంపై ఈ ఏడాది సెప్టెంబరు-అక్టోబరు కల్లా సంతకాలు జరిగే అవకాశం ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. 'అమెరికాతో చర్చల కోసం ఈ ఏడాదినే ప్రధాని మోదీ, వాణిజ్య మంత్రి గోయల్ ఇక్కడకు వచ్చారు. ఇపుడు ఐఎమ్ఎఫ్, ప్రపంచ బ్యాంకు సమావేశాల కారణంగా నేనూ వచ్చాను. వాణిజ్య, ఆర్థిక శాఖ మంత్రులను కలవాల్సి ఉంది. అమెరికా ఉపాధ్యక్షుడు భారత్లో పర్యటిస్తున్నారు. ప్రధాని మోదీని ఆయన కలవనున్నార'ని నిర్మలా సీతారామన్ తెలిపారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్టీఏ) తరహాలో బీటీఏ కుదుర్చుకోవాలని అమెరికా, భారత్ భావిస్తున్నాయని, రెండు దశల్లో బీటీఏ పూర్తి చేయాలన్నది లక్ష్యమని వివరించారు.'అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార టారిఫ్లు విధించారనే కారణంతో మేము అమెరికాతో చర్చలు జరపడం లేదు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం గణనీయంగా సాగుతోంది. దీన్ని మరింతగా పెంచుకునే దృక్పథంతో సాగుతున్నాం' అని నిర్మల పేర్కొన్నారు.

# బ్యాంకింగ్, ఐటీ షేర్ల జోరు

**5 రోజుల్లో రూ.32 లక్షల కోట్ల లాభం**

**ఎఫ్ఐఐ కొనుగోళ్లు- రూ.1970.17 కోట్లు**

**డీఐఐ కొనుగోళ్లు- రూ.246.59 కోట్లు**



మన స్టాక్ మార్కెట్ వరసగా అయిదో ట్రేడింగ్ రోజైన సోమవారమూ రాణించింది. కార్పొరేట్ సంస్థల ఆర్థిక ఫలితాల ప్రభావంతో బ్యాంకింగ్, ఐటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడం, విదేశీ మదుపర్ల పెట్టుబడుల అండతో సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 79,000, నిఫ్టీ 24,000 పాయింట్ల ఎగువన ముగిశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 23 పైసలు పెరిగి, 85.15 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు ధర 2.34% పెరిగి 66.36 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

మదుపర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ గత 5 ట్రేడింగ్ రోజుల్లో రూ.32 లక్షల కోట్లు పెరిగి రూ.4,25,85,629.02 కోట్ల (5 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. సోమవారం ఒక్క రోజే మదుపర్ల సంపద రూ.6 లక్షల కోట్లు పెరగడం గమనార్హం.

ఆద్యంతం లాభాల్లోనే: సెన్సెక్స్ క్రితం ముగింపు (78,553.20)తో పోలిస్తే 350 పాయింట్ల లాభంతో 78,903.09 పాయింట్ల వద్ద ఆరంభమైంది. అదే ఒరవడి కొనసాగిస్తూ 79,635.05 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరింది. చివరకు 855.30 పాయింట్ల లాభంతో 79,408.50 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 273.90 పాయింట్లు పెరిగి 24,125.55 పాయింట్ల వద్ద స్థిరపడింది. గత 5 ట్రేడింగ్ రోజుల్లో సెన్సెక్స్ 5,561.35 పాయింట్లు, నిఫ్టీ 1,726.40 పాయింట్ల మేర దూసుకెళ్లాయి.

7 కంపెనీల షేర్లు డీలా: సెన్సెక్స్ 30 షేర్లలో 7 మినహా మిగతావన్నీ లాభాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా 5.21%, ఇండస్ఇండ్ బ్యాంక్ 4.24%, పవర్గ్రిడ్ 3.61%, బజాజ్ ఫిన్సర్వ్ 3.47%, మహీంద్రా అండ్ మహీంద్రా 3.19%, హెచ్సీఎల్ టెక్నాలజీస్ 2.92%, యాక్సిస్ బ్యాంక్ 2.62%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 2.49% పెరిగాయి. అదానీ పోర్ట్స్ 1.32%, హిందుస్థాన్ యునిలీవర్ 1.04%, ఐటీసీ 1.04%, ఏషియన్ పెయింట్స్ 0.99%, నెస్లే ఇండియా 0.67%, సన్ ఫార్మా 0.4% నష్టపోయాయి.

2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.10 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.26 (260%)ను మధ్యంతర డివిడెండుగా చెల్లించేందుకు ముత్తూట్ ఫైనాన్స్ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది.

అమెరికా మార్కెట్ల విలవిల: ఫెడ్ రిజర్వ్ ఛైర్మన్ పావెల్పై డొనాల్డ్ ట్రంప్ విసుర్లు కొనసాగుతుండడంతో అమెరికా మార్కెట్లు సోమవారం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. భారత కాలమాన ప్రకారం సోమవారం రాత్రి 11:55 గంటలకు డోజోన్స్, నాస్డాక్, ఎస్ అండ్ పీ 500 సూచీలు వరుసగా 3.14%, 3.45%, 3.24% నష్టాలతో ట్రేడవుతున్నాయి. వడ్డీ రేట్లు తగ్గించకపోతే అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనం పాలవుతుందని ఫెడ్పై ట్రంప్ సోమవారమూ విమర్శలు చేయడం ఇందుకు నేపథ్యం.

**త్రైమాసిక ఫలితాల హుషారు..**

సోమవారం ఐసీఐసీఐ బ్యాంకు షేరు రూ.1437 వద్ద, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ షేరు రూ.1,950 వద్ద 52 వారాల గరిష్ఠాన్ని చేరాయి. చివరకు ఐసీఐసీఐ బ్యాంక్ షేరు 0.20% లాభంతో రూ.1,409.40బీ హెచ్డీఎఫ్సీ బ్యాంకు 1.10% పెరిగి రూ.1,927.55 వద్ద స్థిరపడ్డాయి. ఇన్ఫోసిస్ షేరు 2.13% లాభంతో రూ.1,471.50 వద్ద ముగిసింది.

# హైదరాబాద్లో ఆయుధాల ఉత్పత్తి

**ప్రారంభించిన ఎంఈఐఎల్ గ్రూప్ సంస్థ ఐకామ్**




హైదరాబాద్: రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించే చిన్న ఆయుధాల తయారీ కోసం, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించినట్లు మేఘ ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (ఎంఈఐఎల్) అనుబంధ సంస్థ ఐకామ్ టెలీ లిమిటెడ్ సోమవారం వెల్లడించింది. ఆయుధ తయారీ కోసం యూఏఈకి చెందిన ఎడ్జ్ గ్రూప్ అనుబంధ సంస్థ కారకల్ సాంకేతిక సహకారం ఇస్తోంది. కారకల్ పేరుతోనే ఆయుధాలను తన సమీకృత ఇంజినీరింగ్ విభాగం ఆవరణలో ఐకామ్ తయారు చేయనుంది. ఇక్కడ తయారయ్యే ఆయుధాలు భారత సాయుధ దళాలు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్, సాయుధ బలగాలు, రాష్ట్ర పోలీసు, ఎస్పీజీ సంస్థల అవసరాలు తీరుస్తాయి. వివిధ దేశాలకు ఆయుధాల ఎగుమతికి కూడా కారకల్ ఈ కేంద్రాన్ని వినియోగించుకుంటుంది. ఈ కర్మాగారంలో భారత రక్షణ దళాలతో పాటు, ప్రపంచానికి ఉపయోగపడే విధంగా ఆయుధాలను తయారు చేస్తామని ఐకామ్ టెలీ ఎండీ సుమంత్ పాతూరు తెలిపారు. కార్ 816 క్లోజ్ క్వార్టర్స్ బాటిల్ రైఫిల్, కార్ 817 అసాల్ట్ రైఫిల్, తేలికపాటి సీఎస్ఆర్ 338 బోల్ట్-యాక్షన్ స్నైపర్ రైఫిల్, .338 లాపువా మాగ్నమ్ క్యాలిబర్, సీఎస్ఆర్ 308-బోల్ట్ యాక్షన్ స్నైపర్ రైఫిల్, .308 విన్చెస్టర్ క్యాలిబర్, సీఎస్ఆర్ 50 బోల్ట్-యాక్షన్ యాంటీ మెటీరియల్ స్నైపర్ రైఫిల్ వంటివి ఇక్కడ ఉత్పత్తి చేస్తామన్నారు. సమగ్ర శ్రేణి ఆయుధాల తయారీ కేంద్రంగా ఇది పనిచేస్తుందని వివరించారు. చిన్న ఆయుధాల సాంకేతికత బదిలీకి సంబంధించి రెండు దేశాల మధ్య జరిగిన ఒప్పందం ఇదేనని కారకల్ సీఈఓ హమద్ అల్ అమెరి పేర్కొన్నారు.

# సిమ్రన్‌ప్రీత్‌కు రజతం




లిమా (పెరూ): ప్రపంచకప్ షూటింగ్ స్టేజ్-2 టోర్నమెంట్లో భారత్‌కు మరో పతకం దక్కింది. సోమవారం మహిళల 25 మీటర్ల పిస్టల్‌లో సిమ్రన్‌ప్రీత్ కౌర్ బ్రార్ రజతంతో మెరిసింది. ఫైనల్లో ఆమె 33 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. సన్ యుజీ (చైనా, 34) ఒక్క పాయింట్ తేడాతో స్వర్ణాన్ని గెలుచుకుంది. మరో చైనా షూటర్ యావో కియాన్‌గ్జున్ (29) కాంస్యం దక్కించుకుంది. స్టార్ షూటర్ మను బాకర్‌కు నిరాశ ఎదురైంది. క్వాలిఫయింగ్‌లో రెండో స్థానంలో నిలిచిన మను (585).. ఫైనల్లో 22 పాయింట్లే స్కోరు చేసి నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. ఇషా సింగ్ (575) క్వాలిఫయింగ్‌లో వెనుదిరిగింది.

# అగ్రస్థానంలో హంపి



పుణె: మహిళల గ్రాండ్‌ప్రి చెస్ టోర్నమెంట్లో కోనేరు హంపి టైటిల్ దిశగా సాగుతోంది. సోమవారం ఏడో రౌండ్లో ఈ భారత గ్రాండ్‌మాస్టర్ 55 ఎత్తుల్లో జు జినెర్ (చైనా)ను ఓడించింది. పొలీనా షవలోవా (రష్యా)తో పోరును ద్రోణవల్లి హారిక 43 ఎత్తుల్లో డ్రా చేసుకుంది. దివ్య దేశ్‌ముఖ్ 42 ఎత్తుల్లో బత్కుయుగ్ (మంగోలియా)పై విజయం సాధించగా.. అలీనా కలిన్‌స్కయా (రష్యా)తో వైశాలి పాయింట్ పంచుకుంది. మరో రెండు రౌండ్లు మిగిలున్న ఈ టోర్నమెంట్లో.. హంపి 5.5 పాయింట్లతో ముందంజలో ఉంది. దివ్య దేశ్‌ముఖ్ (5) రెండు, హారిక (3.5) నాలుగో స్థానాల్లో ఉన్నారు. వైశాలి (3) అయిదో స్థానంలో కొనసాగుతోంది.

# థాంక్యూ నాయర్



ముంబయి: వేటుకు గురైన సహాయ కోచ్ అభిషేక్ నాయర్ ప్రభావం టీమ్‌ఇండియా ఆటగాళ్లపై చాలానే ఉంది. అందరూ అతణ్ని ఎంతో గౌరవిస్తారు. రోహిత్, రాహుల్, శ్రేయస్ సహా చాలా మంది ఆటగాళ్లు నాయర్ కోచింగ్ నైపుణ్యం గురించి గొప్పగా చెప్పారు. నాయర్ జట్టును వీడాక కూడా అతడితో రోహిత్ అనుబంధం కొనసాగుతోంది. రోహిత్ ఈ నెల 16న వాంఖడేలో నాయర్‌తో కలిసి పని చేస్తూ కనిపించాడు. 2027 వరకు కూడా ఫిట్‌నెస్, బ్యాటింగ్ విషయంలో నాయర్ సహకారం తీసుకోవాలని రోహిత్ భావిస్తున్నాడని వార్తలొచ్చాయి. నాయర్ కేకేఆర్ సహాయ సిబ్బందితో చేరిన నేపథ్యంలో ఈ ఐపీఎల్‌లో అతడితో రోహిత్ భాగస్వామ్యం కొనసాగుతుందా లేదా అన్నది తెలియదు. అయితే తాజాగా చెన్నైపై మెరుపు ఇన్నింగ్స్ (76 నాటౌట్)తో ఫామ్‌లోకి వచ్చిన రోహిత్.. "థ్యాంక్స్ బ్రో" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో నాయర్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

# నితీశ్‌కు బీసీసీఐ కాంట్రాక్టు




**శ్రేయస్, ఇషాన్‌లకు మళ్లీ అవకాశం..**

**ఎ+లో రోహిత్, కోహ్లి, జడేజా, బుమ్రా**

దిల్లీ: భారత క్రికెటర్లకు బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులను ప్రకటించింది. గత ఏడాది లాగే కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా.. రూ.7 కోట్ల వార్షిక వేతనం చెల్లించే ఎం గ్రేడ్‌లో చోటు దక్కించుకున్నారు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్‌తో పాటు కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య, మహ్మద్ షమి, రిషబ్ పంత్ 'ఎ' గ్రేడ్‌లో ఉన్నారు. ఈ గ్రేడ్ ఆటగాళ్లకు రూ.5 కోట్ల వార్షిక వేతనం దక్కుతుంది. రోడ్డు ప్రమాదం వల్ల ఏడాదికి పైగా క్రికెట్ ఆడకపోవడంతో నిరుడు 'బి'లో ఉన్న పంత్.. తిరిగి 'ఎ'లో స్థానం సంపాదించాడు. గత ఏడాది 'ఎ'లో ఉన్న రవిచంద్రన్ అశ్విన్ రిటైరవడంతో కాంట్రాక్టు కోల్పోయాడు. టీమ్‌ఇండియాకు దూరంగా ఉన్న సమయంలో రంజీ ట్రోఫీ ఆడనందుకు నిరుడు బీసీసీఐ కాంట్రాక్టు కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ తిరిగి అవకాశం అందుకున్నారు. శ్రేయస్‌కు 'బి' కాంట్రాక్టు దక్కగా.. ఇషాన్ 'సి'లో ఉన్నాడు. రూ.3 కోట్ల వేతనం చెల్లించే 'బి' కాంట్రాక్టులో శ్రేయస్‌తో పాటు భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్ ఉన్నారు. 'సి'లో కొత్తగా తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డితో పాటు వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, అభిషేక్ శర్మ, ఆకాశ్ దీప్ అవకాశం దక్కించుకున్నారు. గత ఏడాది ఐపీఎల్‌లో మెరుపుల తర్వాత నితీశ్ బంగ్లాదేశ్‌పై టీ20లు, ఆస్ట్రేలియాపై టెస్టులు ఆడాడు. ఈ రెండు సిరీస్‌ల్లోనూ అతను రాణించాడు. మరో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ 'సి'లో చోటు నిలబెట్టుకున్నాడు. 3 టెస్టులు లేదా 8 వన్డేలు లేదా 10 టీ20లు ఆడిన క్రికెటర్లు బీసీసీఐ కాంట్రాక్టుకు అర్హులు. వారికి నేరుగా 'సి'లో అవకాశం దక్కుతుంది. ఈ గ్రేడ్ ఆటగాళ్ల వేతనం రూ.కోటి.

**వారు అక్కడే ఎందుకంటే?**

సాధారణంగా మూడు ఫార్మాట్లలో ఆడే ఆటగాళ్లకే 'ఎం'లో అవకాశం దక్కుతుంది. కానీ రోహిత్, కోహ్లి, జడేజా టీ20ల నుంచి రిటైరైనప్పటికీ ఈ గ్రేడ్‌లో ఉండడం ఆశ్చర్యం కలిగించే విషయం. అయితే గ్రేడ్‌ల ఎంపికకు 2023 అక్టోబరు 1 నుంచి సెప్టెంబరు 20 వరకు ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్నారు. గత ఏడాది జూన్‌లో టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యులు కావడంతో రోహిత్, కోహ్లి, జడేజాలను 'ఎ+'లోనే కొనసాగించారు.

**ఎవరికి ఏ కాంట్రాక్టు?**

**ఎ+ (ఏడాదికి రూ.7 కోట్లు):** రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా

**ఎ (రూ.5 కోట్లు):** సిరాజ్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్య, మహ్మద్ షమి, రిషబ్ పంత్

**బి (రూ.3 కోట్లు):** సూర్యకుమార్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్

**సి (రూ.కోటి):** నితీశ్‌కుమార్ రెడ్డి, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ముకేశ్ కుమార్, సంజు శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రజత్ పాటీదార్, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, ఆకాశ్ దీప్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా





# టైటాన్స్.. తగ్గేదేలే

**ఐపీఎల్-18లో ఆరో విజయం**

**శుభ్‌మన్ సూపర్ ఇన్నింగ్స్.. మెరిసిన సాయి, బట్లర్, రషీద్**

**కోల్‌కతాకు మరో ఓటమి**




ప్రసిద్ధ్ కృష్ణ (2/25)

కోల్‌కతా: ఓపెనింగ్‌లో శుభ్‌మన్, సాయి సుదర్శన్ బలమైన పునాది వేస్తే.. తర్వాత బట్లర్ దంచేస్తాడు. బౌలర్లు సమష్టిగా సత్తా చాటి ప్రత్యర్థికి కళ్లెం వేస్తారు.. ఈ సీజన్లో గుజరాత్ విజయ సూత్రం ఇదే! సోమవారం కోల్‌కతాతో మ్యాచ్‌లోనూ అదే జరిగింది. ఆల్‌రౌండ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టైటాన్స్ 39 పరుగుల తేడాతో కేకేఆర్‌ను ఓడించింది. మొదట 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' శుభ్‌మన్ గిల్ (90) సూపర్ ఇన్నింగ్స్‌కు.. సాయి సుదర్శన్ (52), బట్లర్ (41) మెరుపులు తోడవడంతో టైటాన్స్ 3 వికెట్లకు 198 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం రషీద్ ఖాన్ (2/25), ప్రసిద్ధ్ కృష్ణ (2/25) సహా గుజరాత్ బౌలర్లందరూ అదరగొట్టడంతో కేకేఆర్ 159/8కు పరిమితమైంది. రహానె (50 ) మినహా ప్రధాన బ్యాటర్లు తేలిపోయారు.


**రహానె ఉన్నంతసేపు..:** భారీ ఛేదనలో కోల్‌కతాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. వరుసగా విఫలమవుతున్న డికాక్ స్థానంలో జట్టులోకి వచ్చిన గుర్బాజ్ (1).. సిరాజ్ వేసిన తొలి ఓవర్లోనే వికెట్ల ముందు దొరికిపోయాడు. నరైన్ (17బీ 13 బంతుల్లో 2x4, 1x6) కాసేపు మెరుపులు మెరిపించి వెనుదిరిగాడు. ఈ స్థితిలో కెప్టెన్ రహానె ఒక ఎండ్‌లో నిలకడగా ఆడుతూ జట్టును పోటీలో ఉంచాడు. అతను చూడముచ్చటైన షాట్లతో అలరించాడు. కానీ రహానెకు మరో ఎండ్ నుంచి సహకారం లేకపోయింది. వెంకటేశ్ అయ్యర్ (19 బంతుల్లో 14) చాలాసేపు క్రీజులో ఉన్నా బ్యాట్ ఝళిపించలేకపోయాడు. 36 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసిన రహానె.. 46 బంతుల్లో 108 పరుగులు చేయాల్సిన స్థితిలో, సుందర్ బౌలింగ్‌లో షాట్ ఆడబోయి స్టంపౌటైపోయాడు. బ్యాటింగ్ ఆర్డర్లో ముందు వచ్చిన రసెల్ కొన్ని షాట్లు ఆడి కేకేఆర్‌లో ఆశలు రేపాడు. కానీ అతను.. రషీద్ బౌలింగ్‌లో స్టంపౌటవడంతో కోల్‌కతాకు దారులు మూసుకుపోయాయి. రింకు సింగ్ (14 బంతుల్లో 17) ధాటిగా ఆడలేకపోయాడు. ప్రసిద్ధ్.. ఒకే ఓవర్లో రమణ్‌దీప్ (1), మొయిన్ అలీ (0)లను ఔట్ చేసి కేకేఆర్ పనిపట్టాడు. గుజరాత్ గెలుపు ఖాయమయ్యాక 'ఇంపాక్ట్ ప్లేయర్'గా తొమ్మిదో స్థానంలో వచ్చిన రఘువంశీ (27 నాటౌట్‌బీ 13 బంతుల్లో 3x4, 1x6) కొన్ని షాట్లు ఆడి కోల్‌కతా ఓటమి అంతరాన్ని తగ్గించాడు.

**టాప్-3 అదరహో:** మొదట గుజరాత్ ఇన్నింగ్స్‌లో ఆటంతా ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్‌లదే. లీగ్‌లో అత్యంత నిలకడైన ఓపెనింగ్ జోడీ అయిన ఈ ద్వయం మరోసారి సూపర్ బ్యాటింగ్‌తో జట్టుకు భారీ స్కోరు సాధించి పెట్టింది. కోల్‌కతా బౌలర్లకు అవకాశమే ఇవ్వకుండా పూర్తి ఆధిపత్యం చలాయించిన గిల్, సుదర్శన్.. అదిరే షాట్లతో అలరించారు. మంచి బంతులను గౌరవిస్తూ, చెత్త బంతులను శిక్షిస్తూ సాగిన ఈ జోడీ.. బంతిని పెద్దగా గాల్లోకి లేపకపోవడంతో ఇన్నింగ్స్ ప్రథమార్ధంలో వికెట్ పడే సంకేతాలే కనిపించలేదు. దాదాపు ఒకే వేగంతో ఆడిన గిల్, సాయి.. వరుస బంతుల్లో అర్ధశతకాలు సాధించడం విశేషం. గిల్ 34 బంతుల్లో, సాయి 33 బంతుల్లో ఈ ఘనతనందుకున్నారు. వీరి అర్ధశతకాలు పూర్తయిన ఓవర్లోనే గుజరాత్ స్కోరు 100 దాటింది. 12 ఓవర్లకు 113/0తో టైటాన్స్ తిరుగులేని స్థితిలో నిలిచింది. ప్రధాన బౌలర్లందరూ వికెట్ తీయడంలో విఫలమయ్యాక, కేకేఆర్ కెప్టెన్ రహానె.. రసెల్‌ను బరిలోకి దించగా, అతను సుదర్శన్‌ను ఔట్ చేశాడు. అయినా కోల్‌కతాకు ఉపశమనం లేకపోయింది. బట్లర్ అదే ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు బాదేశాడు. మరో ఎండ్‌లో గిల్ గేరు మార్చడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. అర్ధశతకం తర్వాత గిల్ 21 బంతుల్లోనే 40 పరుగులు చేయడం విశేషం. 19వ ఓవర్లో 90 మీదికి వచ్చిన గిల్ సెంచరీ పూర్తి చేసేలా కనిపించాడు. కానీ వైభవ్ అతణ్ని ఔట్ చేశాడు. మరోవైపు బట్లర్ దూకుడు కొనసాగించడంతో టైటాన్స్ 200కు చేరువగా వెళ్లింది.




శుభ్‌మన్ గిల్ (90)

# రాజాలా దర్జాగా పోయిరా మామా!




"వన్‌డే హీరో నువ్వే ఫ్రెండూ.. నీ కోసమే డప్పుల్ సౌండు.. అస్సల్ తగ్గకు అట్నే ఉండు.. మొక్కుతారు కాళ్లు రెండు.. నిన్నే చూస్తున్నాది.. ఊరు మొత్తం దేవుడులాగా" అంటూ హుషారుగా పాడుకుంటూ స్టెప్పేస్తున్నారు హీరో ధనుష్. ఇప్పుడాయన.. కథానాయకుడు నాగార్జున కలిసి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్‌రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రష్మిక కథానాయిక. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా ఆదివారం ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు.

"పోయిరా పోయిరా మామా.. అరే రాజాలాగా దర్జాగా పోయిరా మామా" అంటూ సాగిన ఈ మాస్ గీతానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చగా.. భాస్కర భట్ల సాహిత్యమందించారు. హీరో ధనుష్ స్వయంగా ఆలపించారు. శేఖర్ మాస్టర్ నృత్యరీతులు అందించారు. "ఇదొక చక్కటి సోషల్ డ్రామా సినిమా. బలమైన భావోద్వేగాలు, డ్రామా, గ్రాండ్ విజువల్స్‌తో నిండి ఉంటుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి కూర్పు: కార్తీక శ్రీనివాస్, ఛాయాగ్రహణం: నికేత్ బొమ్మి.

# శరవేగంగా 'హృదయపూర్వం'



అగ్రతారల సరసన అవకాశాల్ని అందుకుంటూ.. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది కథానాయిక మాళవిక మోహనన్. ఆమె.. మలయాళ అగ్రకథానాయకుడు మోహన్‌లాల్‌తో కలిసి 'హృదయపూర్వం' అనే సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ పుణెలో జరుగుతున్నట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ఫొటను పంచుకుంది మాళవిక. "రెండు వారాల నుంచి పుణెలో షూటింగ్ చేస్తున్నాం. ఈ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొవాల్సి వస్తుంది కానీ... చాలా సరదాగా ఉంది. మా 'హృదయపూర్వం' చిత్రబృందం మీ కోసం మునుపెన్నడూ చూడని కొత్త ప్రపంచాన్ని పరిచయం చేయడానికి కష్టపడుతోంది. త్వరలో థియేటర్లలో కలుద్దాం" అని వ్యాఖ్యల్ని జోడించింది. ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. త్వరలో ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.



# డబ్బింగ్ పనుల్లో శ్రుతి

అందం, అభినయంతో సినీ ప్రియులను ఆకట్టుకుంటున్న కథానాయిక శ్రుతి హాసన్. తాజాగా ఈమె డబ్బింగ్ పనులు మొదలు పెట్టినట్లు సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్టును పంచుకుంది. దీంతో 'కూలీ' చిత్రానికే ఈమె డబ్బింగ్ చెబుతున్నట్లు నెట్టింట్లో వార్తలు వస్తున్నాయి. కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని కళానిధి మారన్ నిర్మించారు. కథానాయకుడు నాగార్జున, శ్రుతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఇటీవలే చిత్రీకరణను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# క్లైమాక్స్‌లో శివుణ్ని చూసి ప్రేక్షకులు దండం పెడుతున్నారు!

"ఓదెల 2' నాకు సాధ్యమయ్యే కథ కాదు. ఆ పరమశివుడే దీన్ని నాతో రాయించాడని నమ్ముతున్నా. నా మనసులో ఎప్పటికీ ఉండిపోయే ప్రత్యేక చిత్రమిది" అన్నారు దర్శకుడు సంపత్ నంది. ఆయన సూపర్ విజన్‌లో తమన్నా ప్రధాన పాత్రధారిగా అశోక్ తేజ తెరకెక్కించిన చిత్రమే 'ఓదెల 2'. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. వశిష్ఠ ఎన్ సింహా, హెబ్బా పటేల్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు సంపత్ నంది మాట్లాడుతూ.. "ఆ పరమశివుడు లేకుండా ఈ చిత్రం లేదు. దీంట్లో తమన్నా అద్భుతమైన నటనతో అందర్నీ మెప్పించింది. తన 20ఏళ్ల కెరీర్ ఓవైపు.. ఇందులో తన శివశక్తి పాత్ర ఇంకోవైపు అని అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ చిత్ర క్లైమాక్స్‌లో నంది, శివుడు కనిపించినప్పుడు ప్రేక్షకులు ఎలా ఫీలయ్యారన్నది నాకు ఫోన్ చేసి చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. దీంట్లో సమాధి శిక్ష, సైకిల్ ఎపిసోడ్, ఆఖరి 20నిమిషాల యాక్షన్ సీక్వెన్స్ గురించి అందరూ ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు. ఈ మంచిని అందరికీ చెప్పే ప్రయత్నం చేయండి. విడుదలకు ముందే మా సినిమా బ్రేక్ ఈవెన్ అయింది. మాకు ప్రేక్షకుల రూపంలో వచ్చే ప్రతి రూపాయినీ ఆ పరమాత్ముడు ఇచ్చే ప్రసాదంగానే భావిస్తాం" అన్నారు.

# సంపూ - సంతూల అనుబంధం



సంపూర్ణేష్ బాబు 'సోదరా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా మరో హీరోగా నటిస్తున్నాడు. మన్ మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్నదమ్ముల నేపథ్యంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది!!

# స్టార్ట్ - కెమెరా - దేవర





మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై నందమూరి కళ్యాణ్ రామ్, నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ రేపటి నుంచి మొదలు కానుంది. సెట్‌లో ఎన్టీఆర్ రేపటి నుంచి అడుగుపెడుతున్నారు. భువన్ గౌడ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతాన్ని సమకూరుస్తుండగా... ప్రొడక్షన్ డిజైనర్‌గా చలపతి వర్క్ చేస్తున్నారు. వీరితో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణఉలు ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనున్నారు. ఎన్టీఆర్ నటించిన వార్-2 ఆగస్టు 14న విడుదల కానుంది. ఎన్టీఆర్-నీల్ చిత్రం 2026లో ప్రేక్షకుల ముందుకు రానుంది!!

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,